వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, ఫిబ్రవరి 26, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## తప్పు చేశా.. క్షమించండి : బిల్‌గేట్స్



వాషింగ్టన్ : ఎప్‌స్టీన్ ఫైళ్ల కేసులో ఇరుక్కున్న మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ క్షమాపణ చెప్పారు. తనకు ఇద్దరు రష్యా మహిళలతో సంబంధం ఉన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. అయితే జెఫ్రీ ఎప్‌స్టీన్ బాధితులతో తనకెలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎప్‌స్టీన్‌తో తనకు ఉన్న సంబంధాల కారణంగా జరిగిన పరువు నష్టానికి ఆయన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. ఇది పెద్ద తప్పేనని అంగీకరించారు. 'నేనే అక్రమం చేయలేదు. నేనే అక్రమం చూడలేదు' అంటూ మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల విడుదలైన ఎప్‌స్టీన్ ఫైళ్లలో కొందరు మహిళలతో బిల్‌గేట్స్ ఉన్న ఫొటోలపై ఆయన మాట్లాడుతూ వ్యాపార సమావేశాల తర్వాత జెఫ్రీ ఎప్‌స్టీన్ అభ్యర్థన మేరకు అవి తీశారని, అందులో ఎప్‌స్టీన్ సహాయకులు కూడా పాల్గొన్నారని తెలిపారు.


# పరిశ్రమల శక్తిగా తెలంగాణ

**అడోబ్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారితో ముఖ్యమంత్రి భేటీ**

**తెలంగాణ రైజింగ్2047 దృష్టిపథంపై చర్చకృత్రిమ మేధస్సు ప్రభావంపై విశ్లేషణ**

**పచ్చశక్తి, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి.. రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమల భాగస్వామ్యం అవసరమని సీఎం**

హైదరాబాద్: రాష్ట్రాన్ని దేశంలో ముందున్న పరిశ్రమల శక్తిగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు ప్రపంచస్థాయి సంస్థలను తెలంగాణకు ఆకర్షించే విధంగా సమగ్ర ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. అడోబ్ సంస్థ ప్రధాన కార్యనిర్వాహక అధికారి, తెలంగాణ రైజింగ్2047 దృష్టిపథ మండలి సభ్యుడు శంతను నారాయణ్ బుధవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు సాంకేతికత ప్రభావం, భవిష్యత్తులో దాని వినియోగ అవకాశాలపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. కృత్రిమ మేధస్సు పరిశ్రమలు, సేవారంగం, ఉపాధి రంగాలపై చూపబోయే ప్రభావం గురించి ముఖ్యమంత్రి ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రపంచ ధోరణులకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు రూపుదిద్దుకోవాల్సిన అవసరాన్ని శంతను నారాయణ్ వివరించారు. ప్రపంచ పరిశ్రమల రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, సరఫరా వ్యవస్థల పునర్వ్యవస్థీకరణ, పచ్చశక్తి ప్రాధాన్యం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఉపాధిపై కృత్రిమ మేధస్సు ప్రభావం, యువతకు నూతన నైపుణ్యాల అభివృద్ధి, పునర్నైపుణ్య సాధన అవసరంపై కూడా చర్చించారు. తెలంగాణను సాంకేతికంగా, పారిశ్రామికంగా బలోపేతం చేయడంలో ప్రైవేటు రంగం భాగస్వామ్యం కీలకమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు పరిశ్రమల నుంచి మరింత సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. తెలంగాణను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టేందుకు ప్రపంచస్థాయి సంస్థల



అనుభవం ఉపయోగపడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి నివాసంలో గత మూడు రోజులుగా చండీయాగం నిర్వహించినట్లు సమాచారం. కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో నిర్వహించిన ఈ యాగం బుధవారం ముగిసినట్లు తెలిసింది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. గతంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించడం ముఖ్యమంత్రికి వ్యక్తిగత ఆచారంగా కొనసాగుతోందని ఆయన సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. మొత్తంగా పరిశ్రమలు, సాంకేతికత, కృత్రిమ మేధస్సు ఆధారిత ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణను ముందుకు నడిపించాలన్న సంకల్పంతో ప్రభుత్వం కార్యాచరణను వేగవంతం చేస్తున్నట్లు ఈ భేటీ ద్వారా స్పష్టమైంది.



# ప్రాజెక్టు పూర్తి కాకుండానే వైసీపీలా రిబ్బన్ కటింగ్ చేసి దొంగ నాటకాలు ఆడటం మాకు చేతకాదు: ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈ ఏడాది జులైకి వెలిగొండ తొలిదశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని హామీ

దశాబ్దాల కల సాకారం.. రూ.50 కోట్లతో కలక్టరేట్ నిర్మిస్తామని వెల్లడి


జిల్లా ఏర్పడ్డాక తొలిసారి వెళ్లిన ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం

గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చారని విమర్శ

వెలిగొండపై వైసీపీ డ్రామాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన

మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ కళకళ బహిరంగ సభా వేదికలో సీఎం



## తెలుగు రాష్ట్రాల మధ్య తొలి గ్రీన్‌ఫీల్డ్ హైవే.. మేలో ప్రారంభం!

ఖమ్మం-దేవరపల్లి మధ్య సిద్ధమైన తొలి గ్రీన్‌ఫీల్డ్ హైవే

మే నెలలో ఈ రహదారిని ప్రారంభించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఏర్పాట్లు

హైదరాబాద్-విశాఖ మధ్య 56 కిలోమీటర్ల ప్రయాణ దూరం ఆదా

నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్‌గా చలాన్లు జారీ చేసే వ్యవస్థ

ప్రయాణించిన దూరానికే టోల్ వసూలు చేసే సరికొత్త విధానం

## హైదరాబాద్‌లో పాడ్ ట్యాక్సీలు.. మెట్రోకు అనుసంధానంగా కొత్త రవాణా


హైదరాబాద్‌లో పీఆర్‌టీఎస్ పేరుతో కొత్త రవాణా వ్యవస్థ

మెట్రో స్టేషన్లకు అనుసంధానంగా పాడ్ ట్యాక్సీల ఏర్పాటు

ఐటీ కారిడార్, సచివాలయం పరిసరాల్లో తొలిదశ ప్రతిపాదన

సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం కన్సల్టెన్సీకి టెండర్లు

పీపీపీ పద్ధతిలో ప్రాజెక్టును చేపట్టనున్న ప్రభుత్వం





# ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఇజ్రాయెల్‌కు అండగా భారత్

భారత్‌ఇజ్రాయెల్ బంధం చరిత్ర, త్యాగాలపై మోదీ భావోద్వేగ ప్రసంగం

నెస్సెట్‌లో మాట్లాడిన తొలి భారత ప్రధాని గా మరో మైలురాయి

ఉగ్రవాదంపై రెండు దేశాలకూ ఒకే దృఢ వైఖరి అని స్పష్టం

హైఫా యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన భారత సైనికులను స్మరించిన మోదీ

రక్షణ, ఆవిష్కరణల రంగాల్లో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపు

మోదీని సోదరుడిగా అభివర్ణించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు



భారత్–ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం దౌత్య సంబంధాలు మాత్రమే కాకుండా రక్తం, త్యాగాలు, చారిత్రక అనుబంధంతో నిర్మితమైనవని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచే భారత నాగరికతకు యూదు నాగరికతతో అనుబంధం ఉన్నదని, ఈ అనుబంధం కాలక్రమేణా మరింత బలపడుతూ వచ్చిందని ఆయన అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ చేరుకున్న మోదీ, ఆ దేశ పార్లమెంటు

(మిగతా 2వ పేజీలో)



# కుమ్మెర ఘటన హృదయ విదారకం

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్**

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**

**హంతకులను కాపాడే ప్రయత్నం సిగ్గుచేటు**

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడి ఘటన తీవ్ర విషాదానికి దారితీసిందని, రెండు నెలల పసిగుడ్డు ప్రాణం కోల్పోవడం మానవత్వానికే మచ్చ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. మల్లన్న దర్శనం కోసం వెళ్లిన ఒక కుటుంబంపై 20 మంది దాడి చేయడం

(మిగతా 2వ పేజీలో)

# రాహుల్ క్షమాపణ చెప్పాలి

ఏఐ సదస్సు నిరసనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఆగ్రహం

అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్ఠ దెబ్బతిందని విమర్శ

యువత, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

బీజేపీలో చేరిన పలు నాయకులు

రాష్ట్రంలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం



హైదరాబాద్: ఢిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు సదస్సు సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన యాదృచ్ఛికం కాదని, అది పూర్తిగా రాహుల్‌గాంధీ ప్రేరేపించిన సిగ్గుచేటు చర్య అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు మండిపడ్డారు. రాజకీయ భేదాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ దేశ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అవమానించేలా ప్రవర్తించడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాహుల్ దేశ యువతకు, దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని

(మిగతా 2వ పేజీలో)

# ప్రాజెక్టు పూర్తి కాకుండానే వైసీపీలా రిబ్బన్ కటింగ్ చేసి దొంగనాటకాలు ఆడటం చేతకాదు: ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఈ ఏడాది జులైకి వెలిగొండ తొలిదశ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని హామీ**

**దశాబ్దాల కల సాకారం.. రూ.50 కోట్లతో కలక్టరేట్ నిర్మిస్తామని వెల్లడి**

**జిల్లా ఏర్పడ్డాక తొలిసారి వెళ్లిన ముఖ్యమంత్రికి అపూర్వ స్వాగతం**

**గత పాలకులు ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమిచ్చారని విమర్శ**

**వెలిగొండపై వైసీపీ డ్రామాలను ఎండగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు సీఎం శంకుస్థాపన**

**మార్కాపురం జిల్లా కళ, వెలిగొండ కళకళ బహిరంగ సభా వేదికలో సీఎం**



మార్కాపురం: ఈ ఏడాది జులై నాటికి వెలిగొండ తొలిదశ పూర్తిచేసి మార్కాపురం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగు నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత పాలకుడిలా ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ రిబ్బన్ కటింగ్లు చేసి దొంగ నాటకాలు ఆడటం తమకు చేతకాదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వెనుకబాటుకు గురైన మార్కాపురం ప్రాంతాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతీ ఎకరాకూ నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. దీనికోసం విశ్రాంత ఇంజనీర్లతో ఓ బృందాన్ని వేసి అధ్యయనం చేయిస్తామని తెలిపారు. ప్రతీ ఎకరాకూ సాగునీరు ఇచ్చే అంశంపై బ్లూ ప్రింట్ తయారు చేస్తామని అన్నారు. మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవాని పల్లెలో రూ.456 కోట్లతో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రైతులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం మార్కాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, "గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమికి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేటు ఇచ్చారు. అరకు మొదలుకొని ప్రకాశం వరకూ మంచి విజయం అందించారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం, మదనపల్లి, పోలవరం ప్రాంతాలను జిల్లాలు చేస్తానని మాట ఇచ్చి ఇప్పుడు నిలబెట్టుకున్నాను. ఇక్కడి ప్రజలు 150 కిలోమీటర్లు ప్రయాణించి ఒంగోలు కు వెళ్లాల్సిన పని లేకుండా మార్కాపురాన్ని జిల్లా చేశాను. అన్యాయం జరిగిన మదనపల్లికి న్యాయం చేశా" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### శంకుస్థాపనతో పాటు ప్రారంభించే అవకాశం నాకే వచ్చింది

"1996, మార్చి 5న ఈ ప్రాంతంలో నేను పర్యటించినప్పుడు ప్రజల కష్టాలు కళ్లారా చూశాను. శ్రీశైలం నుంచి నీరివ్వమని ఇక్కడి ప్రజలు నన్ను కోరారు. ఆనాడు వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాం. భగవంతుడు మళ్లీ నాకే అవకాశం ఇచ్చాడు. వెలిగొండను పూర్తి చేసి మీ జీవితాల్లో వెలుగులు తెస్తాను. రైతులను ఆదుకుంటాం. 2014-2019లో ప్రాజెక్టు పనులు పరుగులు పెట్టించాం. ఈ ప్రాజెక్టు ద్వారా 4.35 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం. దీని వల్ల గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలకే కాకుండా ఉదయగిరి, కడప జిల్లా బద్వేలుకు కూడా నీరు అందుతుంది. 2019లో మనమే అధికారంలోకి వచ్చి ఉంటే 2021లోనే ప్రాజెక్టు పూర్తి చేసి నీరిచ్చేవాళ్లం. 2019-2024 మధ్య చీకటి రోజులు వచ్చాయి. గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితమంటూ దొంగ నాటకాలు ఆడాడు. చీమకుర్తి, మార్కాపురం సభల్లో 2023లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చాడు. ఉత్తుత్తి ప్రాజెక్టుకు రిబ్బన్ కటింగ్ చేశాడు. ఇలా చేయడం మోసం కాదా. నేను చేయగలిగిందే చెబుతున్నాను. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి రూ.9081 కోట్ల నిధులు కావాలి. ఇప్పటి వరకూ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5451 కోట్లు ఖర్చు చేశాం. భూసేకరణకు రూ.484 కోట్లు, పునరావాసానికి రూ.184 కోట్లు ఖర్చు చేశాం. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రణాళిక చేశాం. ఇంకా రూ.2,540 కోట్లు ఖర్చు చేస్తే కానీ వెలిగొండ పనులు పూర్తి కావు. గడచిన 20 నెలల్లో రూ.540 కోట్లు ఖర్చు చేసి పనులు వేగంగా చేపట్టాం. రూ.456 కోట్లతో విలువైన ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశాను. గత పాలకులు ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ.500 కోట్లు ఖర్చు చేసి పనులు అయిపోయాయని రైతులకు పంగ నామాలు పెట్టారు. మంచి చేసిన వారికి అండగా నిలిస్తేనే ప్రజల జీవితాలు మెరుగు అవుతాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

### రూ.1300 కోట్లతో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు

"అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం. ఎక్కడ పేదలు ఉంటే అక్కడ నేను ఉంటాను. ఎన్నికల్లో చెప్పినట్టే సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పింఛన్ల కోసం ప్రతి ఏటా రూ.34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్నాం. స్త్రీ శక్తి కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలు రావాలని డ్వాక్రా సంఘాలు స్థాపించాను. ఈ ఏడాది లక్షమంది ఆడబిడ్డలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ కింద రైతులకు మూడు విడతల్లో రూ. 20,000 ఇస్తున్నాం. 2027లో పుష్కరాలకు ముందే పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నల్లమల సాగర్ కు గోదావరి నీళ్లు ఇస్తాం. అది వచ్చేలోగా ఈ ఏడాది జులై నాటికి నల్లమల సాగర్ పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేస్తాం. ఈ ప్రాజెక్టు కోసం ఇంకా రూ. 2 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. గతేడాది హంద్రినీవాపై శ్రద్ధ పెట్టాం. ఈ ఏడాది వెలిగొండ పై శ్రద్ధ పెట్టి ప్రజల జీవితాల్లో జలకళ తీసుకొస్తాం. హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. సీమతో పాటు మార్కాపురం, ప్రకాశం జిల్లాలను ఉద్యాన పంటలతో అభివృద్ధి చేస్తాం. మార్కాపురాన్ని ఉద్యాన పంటలకు కేంద్రంగా తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి. రూ.1300 కోట్లు వ్యయంతో నల్లమల సాగర్ నుంచి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందించే బాధ్యత తీసుకుంటాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

### రూ.50 కోట్లతో జిల్లా కలెక్టరేట్ నిర్మిస్తాం

"ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే మార్కాపురాన్ని జిల్లాగా చేసి ఇక్కడి ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాం. మార్కాపురం జిల్లాలో భూ రికార్డుల సమస్యలున్నాయి. మేము అధికారంలోకి వస్తూనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేశారు. అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టారు. సర్వే రాళ్లపై వారి ఫోటోలు వేసుకున్నారు. మేము రాజముద్రతో పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో భూమి రికార్డులు భద్రంగా తయారు చేయిస్తున్నాం. ఎవరైనా తప్పు రికార్డులు చేస్తే తాట తీస్తామని హెచ్చరిస్తున్నాను. మార్కాపురం జిల్లా నూతన కలెక్టరేట్ భవనానికి రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నాం. 20 నెలల పాలనలో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. అవినీతికి తావు లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం. వరద నీరు వృథాగా పోకుండా భూగర్భ జలాలు పెంచుతాం. గోదావరి నుంచి 6000 టీఎంసీలు, కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి వెళ్లింది. వెలిగొండ ప్రాజెక్టుకు కావాల్సింది కేవలం 53 టీఎంసీల నీరే. ఈ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఫ్లోరైడ్ సమస్య ఉన్న ప్రాంతాల్లో సురక్షిత నీరు సరఫరా చేస్తాం. పరిశుభ్రమైన రాష్ట్రం కోసం ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నాం. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 కార్యక్రమం చేపట్టాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఇప్పుడే కాదు.. ఎప్పటికీ ఇజ్రాయెల్‌కు అండగా భారత్



అయిన నెస్సెట్లో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వేదికపై మాట్లాడిన తొలి భారత ప్రధానిగా నిలవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రస్తుత ఇజ్రాయెల్ భూభాగంలోని హైఫా ప్రాంతంలో మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో స్థానికులను రక్షించేందుకు పోరాడుతూ వేలాది భారత సైనికులు ప్రాణత్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. ఆ త్యాగాలు రెండు దేశాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచాయని, ఈ బంధం చరిత్రలో చెరిగిపోని అధ్యాయంగా నిలిచిందన్నారు. ఒక గొప్ప నాగరికతకు చెందిన ప్రజల ప్రతినిధిగా మరో గొప్ప నాగరికతను ఉద్దేశించి మాట్లాడుతున్నానని చెప్పడం తనకు గర్వకారణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రవాదం విషయంలో భారత్ మరియు ఇజ్రాయెల్ అనుభవాలు చాలా దగ్గరగా ఉన్నాయని మోదీ స్పష్టం చేశారు. 2023 అక్టోబర్ 7న హమాస్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారత ప్రజల సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. నిరపరాధ పౌరులపై జరిగే దాడులు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించరానివని, ఉగ్రవాదాన్ని ఏ రూపంలోనైనా నిర్మూలించాల్సిందేనని పునరుద్ఘాటించారు. భారత్ కూడా దశాబ్దాలుగా ఉగ్రవాదానికి బలైన దేశమేనని, ముంబై 26/11 దాడుల్లో భారతీయులతో పాటు ఇజ్రాయెల్ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రపంచంలో శాంతి, భద్రతలకు అతిపెద్ద ముప్పు ఉగ్రవాదమేనని, దీనిపై పోరాటం కోసం దేశాల మధ్య సమన్వయం అత్యంత అవసరమని మోదీ అన్నారు. గాజా ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు రూపొందుతున్న ప్రణాళికలకు భారత్ మద్దతు ఇస్తోందని, ఆ ప్రాంత ప్రజలందరికీ న్యాయం, శాంతి కలగాలని భారత్ కోరుకుంటోందన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే హింసాత్మక చర్యలను ప్రపంచం మొత్తం కలిసికట్టుగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు సంక్లిష్టంగా మారుతున్న నేపథ్యంలో నమ్మకమైన మిత్రదేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ప్రధాని పేర్కొన్నారు. భారత్ఇజ్రాయెల్ ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ రంగం కీలక స్థానం దక్కించుకుందని, భవిష్యత్తులో ఈ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక రంగం, ఆవిష్కరణలు, స్టార్టప్ వ్యవస్థల్లో ఇజ్రాయెల్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తోందని, భారత యువత కూడా అదే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్‌ను స్టార్టప్ దేశంగా అభివర్ణించిన మోదీ, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా రెండు దేశాలు పరస్పరం సహకరించుకోవచ్చని చెప్పారు. కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, రక్షణ సాంకేతికత వంటి రంగాల్లో భాగస్వామ్యం పెరగడం ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశను తీసుకువస్తుందని అభిప్రాయపడ్డారు. యువత శక్తిని సృజనాత్మక దిశగా వినియోగించుకుంటే ప్రపంచ స్థాయిలో కొత్త అవకాశాలు సృష్టించవచ్చని అన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా మోదీని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, ఆయనను స్నేహితుడికంటే ఎక్కువగా భావిస్తున్నానని పేర్కొన్నారు. భారత్ఇజ్రాయెల్ సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించారని, ఆయన నాయకత్వంలో ఈ బంధం మరింత బలపడిందన్నారు. ప్రపంచ రాజకీయాల్లో ప్రభావవంతమైన నాయకుల్లో మోదీ ఒకరని, ఇజ్రాయెల్‌కు నిజమైన మిత్రుడని ఆయన వ్యాఖ్యానించారు. రెండు దేశాలు కూడా ఉగ్రవాదం, భద్రతా సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పరస్పర సహకారం మరింత అవసరమని నెతన్యాహు పేర్కొన్నారు. ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో కలిసి పనిచేస్తే రెండు దేశాలు మరింత శక్తివంతంగా ఎదగగలవని అన్నారు. భారత్ భారీ జనాభా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థతో ప్రపంచంలో కీలక శక్తిగా నిలుస్తోందని, ఇజ్రాయెల్ కూడా తన సామర్థ్యంతో ప్రపంచ వేదికపై ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని ఆయన చెప్పారు. ఈ పర్యటన ద్వారా రెండు దేశాల మధ్య వ్యూహాత్మక, రక్షణ, సాంకేతిక, ఆర్థిక రంగాల్లో సహకారం మరింత విస్తరించే అవకాశం ఉందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. చారిత్రక అనుబంధం, పరస్పర నమ్మకం, భద్రతా సహకారం వంటి అంశాలపై నిలిచిన భారత్ఇజ్రాయెల్ సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉగ్రవాద నిర్మూలన, శాంతి స్థాపన, సాంకేతిక అభివృద్ధి వంటి సామాన్య లక్ష్యాల దిశగా రెండు దేశాలు కలిసి ముందుకు సాగుతాయని ఈ పర్యటన స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని వారు పేర్కొంటున్నారు.

# రాహుల్ క్షమాపణ చెప్పాలి

డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన లంకల రమేశ్‌రెడ్డి, విజేశ్వర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివశంకర్, వేణుగోపాల్‌రెడ్డి, శివప్రసాద్, నరేశ్‌కుమార్, న్యాయవాది శివకుమార్ తదితరులు పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని మావోయిస్టు ప్రభావం నుంచి పూర్తిగా విముక్తి చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేరికల కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాధవరం కాంతారావు, గణేశ్‌కుందే, నిరంజన్ యాదవ్, శ్రీధర్, కిశోర్, తాడూరి శ్రీనివాస్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కూడా ఆయన స్పందిస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. వరుసగా జరుగుతున్న హింసాత్మక ఘటనలు ప్రజల్లో భయాందోళనలు పెంచుతున్నాయని అన్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లా బాన్సువాడ, కామారెడ్డి టౌన్, నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లలో జరిగిన ఘటనలపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని ఆయన డీజీపీ శివధర్‌రెడ్డిని కోరారు. బుధవారం ఎమ్మెల్యే హరీశ్‌బాబు, ఎమ్మెల్సీలు సి.అంజిరెడ్డి, మల్క కొమురయ్యలతో కలిసి డీజీపీకి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పటిష్ఠం చేయడానికి తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కుమ్మెర ఘటన హృదయ విదారకం

అధికార అహంకారానికి నిదర్శనమని కేటీఆర్ అన్నారు. విచక్షణ లేకుండా జరిగిన దాడిలో ఒక వ్యక్తి కాలితో తన్నడంతో రెండు నెలల పాప ప్రాణాలు కోల్పోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిశువు మరణించినా హత్య కేసు నమోదు చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తూ, పోలీసులు స్వయంగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందని సూచించారు. ఫిర్యాదు ఇవ్వడంలో కూడా బాధితులను ఇబ్బంది పెట్టారనే ఆరోపణలు వెలువడడం మరింత ఆందోళనకరమని తెలిపారు. ఈ ఘటనను రాజకీయంగా ఉపయోగించుకోవడం తమ ఉద్దేశం కాదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కేటీఆర్ స్పష్టం చేశారు. పసిపాపకు కులం, మతం, అధికారాల గురించి ఏమాత్రం తెలియదని, అలాంటి అమాయక ప్రాణం కోల్పోవడం సమాజాన్ని కలచివేసే విషయం అన్నారు. ఒక తండ్రిగా ఈ ఘటన గురించి తెలిసి తీవ్రంగా తల్లడిల్లిపోయానని భావోద్వేగం వ్యక్తం చేశారు. ఈ కేసులో సంబంధిత 8 మందిపై హత్య కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని, అవసరమైతే అసెంబ్లీలోనూ ఈ అంశాన్ని లేవనెత్తుతామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీఆర్ఎస్ తరఫున రూ.1 లక్ష ఆర్థిక సాయం చెక్కును అందజేసిన కేటీఆర్, బాధితుల ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించారు. ఈ ఘటన మానవత్వానికే మచ్చగా నిలిచిందని, నిరుపేద కుటుంబంపై జరిగిన ఈ దాడి సమాజం మొత్తం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పాడ్ ట్యాక్సీలు.. మెట్రోకు అనుసంధానంగా కొత్త రవాణా

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించి, మెట్రో ప్రయాణికులకు మెరుగైన లాస్ట్-మైల్ కనెక్టివిటీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నగరంలో 'పర్సనలైజ్డ్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్' (పీఆర్‌టీఎస్) లేదా పాడ్ ట్యాక్సీలను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం కన్సల్టెంట్‌ను నియమించేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (ఎవీఞా) తాజాగా టెండర్లను ఆహ్వానించింది. ముఖ్యంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, సచివాలయం వంటి రద్దీ ప్రాంతాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. రాయదుర్గం, హైటెక్ సిటీ మెట్రో స్టేషన్ల నుంచి కార్యాలయాలకు సులభంగా చేరుకునేలా ఈ పాడ్ కార్లు ఉపయోగపడతాయి. మెట్రో స్టేషన్‌లో దిగిన తర్వాత కూడా ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా, నేరుగా గమ్యస్థానాలకు చేరడం దీని ముఖ్య ఉద్దేశం. ఈ పీఆర్‌టీఎస్ వ్యవస్థలో డ్రైవర్ లేకుండా, విద్యుత్‌తో నడిచే చిన్నపాటి కార్లు ఎలివేటెడ్ ట్రాక్‌లపై ప్రయాణిస్తాయి. ఒక్కో కారులో 4 నుంచి 8 మంది వరకు ప్రయాణించవచ్చు. ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో 'డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్' (ఐదీఖీూ) విధానంలో చేపట్టాలని హెచ్ఎంఆర్ఎల్ నిర్ణయించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ ప్రతిపాదనలు వచ్చినప్పటికీ అవి కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో రెండో దశ విస్తరణతో పాటు ఈ పీఆర్‌టీఎస్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించింది. కన్సల్టెంట్ నియామకం కోసం జారీ చేసిన టెండర్లకు బిడ్లు దాఖలు చేసేందుకు మార్చి 25ను ఆఖరి తేదీగా నిర్ణయించారు. కన్సల్టెంట్ ఇచ్చే నివేదిక ఆధారంగా తుది మార్గాలను ఖరారు చేయనున్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య తొలి గ్రీన్‌ఫీల్డ్ హైవే.. మేలో ప్రారంభం!

**ఖమ్మం-దేవరపల్లి మధ్య సిద్ధమైన తొలి గ్రీన్‌ఫీల్డ్ హైవే**

**మే నెలలో ఈ రహదారిని ప్రారంభించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఏర్పాట్లు**

**హైదరాబాద్-విశాఖ మధ్య 56 కిలోమీటర్ల ప్రయాణ దూరం ఆదా**

**నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్‌గా చలాన్లు జారీ చేసే వ్యవస్థ**

**ప్రయాణించిన దూరానికే టోల్ వసూలు చేసే సరికొత్త విధానం**

తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి రవాణా వ్యవస్థలో సరికొత్త శకం ప్రారంభం కానుంది. ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని దేవరపల్లి వరకు నిర్మించిన తొలి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేని మే నెలలో ప్రారంభించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (చీనూ×) ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఈ నాలుగు వరుసల రహదారి అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే వారికి ఈ రహదారి ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. ప్రస్తుతం సూర్యాపేట, విజయవాడ మీదుగా 676 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉండగా, ఈ కొత్త మార్గం ద్వారా 56 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మొత్తం 162 కిలోమీటర్ల పొడవున రూ.4,451.87 కోట్ల వ్యయంతో ఈ రహదారిని అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించారు. 95 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ హైవే అనేక ప్రత్యేకతలను కలిగి ఉంది. అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఝూమీూ) ద్వారా ప్రతి 2 కిలోమీటర్లకు ఒక 360-డిగ్రీల సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. అతివేగం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం వంటి ఉల్లంఘనలను ఈ కెమెరాలు గుర్తించి ఆటోమేటిక్‌గా చలాన్లు జారీ చేస్తాయి. రహదారిపైకి ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ప్రయాణించారో, ఆ దూరానికే టోల్ వసూలు చేస్తారు. ఇందుకోసం కేవలం 9 చోట్ల మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతి 50 కిలోమీటర్లకు ఒక చోట హోటళ్లు, వాష్‌రూమ్‌లు, పెట్రోల్ బంకులతో కూడిన "వే సైడ్ ఎమినిటీస్" నిర్మిస్తున్నారు. రోడ్డుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సమీపంలోని పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంకుల వివరాలు తెలుసుకోవచ్చు. రహదారి పొడవునా సోలార్ ప్యానెల్స్‌తో కూడిన ఆటోమేటిక్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

# మొబైల్ యాప్‌తో పార్శిల్ బుకింగ్

## దక్షిణ మధ్య రైల్వే డోర్ టు డోర్ పార్శిల్ సేవలు...

## రైల్ పార్శిల్ యాప్‌ను ప్రారంభించిన జనరల్ మేనేజర్...




సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ రైల్వే చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, దక్షిణ మధ్య రైల్వే రైల్ పార్శిల్ యాప్ ద్వారా డోర్ టు డోర్ పార్సిల్ సేవలు ప్రారంభించింది. ఈ మేరకు బుధవారం రైల్ పార్శిల్ యాప్ ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికతతో, పారదర్శకమైన ట్రాకింగ్ సౌకర్యంతో రైల్ పార్సెల్ అప్ సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. వినియోగదారులు ఇకపై పార్శిల్ బుకింగ్ కోసం రైల్వే స్టేషన్లకు రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేవలం ఒక మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే పార్శిళ్లను పంపవచ్చని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు ఎంతో ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ డివిజన్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశామని, ఈ విధానం ద్వారా పార్శిళ్లను కస్టమర్ ఇంటి వద్దే సేకరించి, గమ్యస్థానానికి చేర్చే పూర్తి బాధ్యతను రైల్వే తీసుకుంటుందని శ్రీవాస్తవ వివరించారు.

### రైల్వే ఆదాయాన్ని పెంచేలా ఐఐఎం బెంగళూరుతో ఒప్పందం...

ఐఐఎం బెంగళూరు తో కుదుర్చుకున్న ఒప్పందం గురించి ప్రస్తావిస్తూ..రవాణా రంగంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేసి, రైల్వే ఆదాయాన్ని పెంచేలా వ్యూహాలను రూపొందించడానికి ఈ భాగస్వామ్యం తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతికతతో, పారదర్శకమైన ట్రాకింగ్ సౌకర్యంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.



## గుల్మోహర్ పార్క్‌లో ఘనంగా పతంజలి ఉచిత యోగా 8వ వార్షికోత్సవం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): గుల్మోహర్ పార్క్ కాలనీలోని పార్కులో గత 8 ఏళ్లుగా కొనసాగుతున్న పతంజలి ఉచిత యోగా తరగతుల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. యోగా గురువులు నూనె సురేందర్ మరియు వెంకటేష్ ఈ కార్యక్రమానికి సంబంధించినా వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా సుమారు 100 మంది యోగా అభ్యాసకులు, రాష్ట్ర మరియు వెస్ట్ జోన్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొని హోమం, మంత్రోచ్చారణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర భారత్ స్వాభిమాన్ సమితి సంఘటనా కార్యదర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ.. నిత్యం యోగా చేయడం వల్ల శరీరంలోని అంతర్గత మరియు బాహ్య అవయవాలు దృఢంగా మారుతాయని పేర్కొన్నారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా ఆయుష్షు పెరుగుతుందని ఆయన వివరించారు. రాబోయే 9వ వార్షికోత్సవం నాటికి వివిధ వార్డులలో కనీసం 50 యోగా తరగతులను ప్రారంభించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర పతంజలి అధ్యక్షులు శ్రీధర్, బి ఎస్ టి ఉపాధ్యక్షులు శివకుమార్, రాజేంద్ర చారి, భరత్, యోగా గురువు స్నేహ మరియు సీనియర్ అభ్యాసకులు రాజేంద్ర ప్రసాద్, సాయినాథ్, ప్రేమ్ చంద్, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, విజయ, రమ, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## సైబరాబాద్ కమిషనర్‌తో బండి రమేష్ భేటీ

### - కూకట్పల్లి అభివృద్ధిపై సుదీర్ఘ చర్చలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం ఉదయం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్‌లో భాగంగా నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన గుమ్మల్ల శృజన ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై సుదీర్ఘంగా, కూలంకుషంగా చర్చించారు. ముఖ్యంగా కూకట్పల్లి కూడలి వద్ద ప్రతిపాదిత ఫ్లైఓవర్, చెరువుల సుందరీకరణ, జేఎన్టీయూ పరిసరాల్లో రోడ్డు విస్తరణతో పాటు ఫ్లైఓవర్ ప్రణాళికలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. సమావేశం అనంతరం కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జోనల్, సర్కిల్ స్థాయిలో అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి సమస్యకు సమగ్ర పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## వరల్డ్ అచీవర్స్ అవార్డు గ్రహీత కర్క నాగరాజుకు బండి రమేష్ అభినందనలు



కూకట్ పల్లి : ఫిబ్రవరి 25(వాయిస్ టుడే ): కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌కు చెందిన ఐ.ఎన్.టి.యు.సి మరియు పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్క నాగరాజు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు --2026 అవార్డును అందుకోవడం గర్వకారణమని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు ఆంజనేయనగర్‌లోని హేమదుర్గ భవన్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. దేశ రాజధాని న్యూ ఢిల్లీ లోని జనక్‌పురిలో ఉన్న హ్యాట్ సెంట్రిక్ జానకిపూరి లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత మాజీ క్రికెటర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం విశేషమని పేర్కొన్నారు. సోషల్ సర్వీస్ మరియు ట్రేడ్ యూనియన్ లీడర్‌షిప్ కేటగిరీలో ఎంపిక కావడం అభినందనీయమని బండి రమేష్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, కార్మికుల సమస్యల పరిష్కారంలో కర్క నాగరాజు చూపుతున్న కృషి మరింత మందికి ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్క పెంటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, తూము మనోజ్ కుమార్, సంజీవరావు, సతీష్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసును ఛేదించిన ఓయూ పోలీసులు

### 95.4 గ్రాములు బంగారం, నగదు స్వాధీనం



సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన చోరీ కేసులో పని మనిషి ను అరెస్టు చేసి బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఓయూ ఏసీపీ జి. జగన్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు తెలియజేశారు. హబ్సిగూడ గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎల్.కె.ఎం. రావు ఇంట్లో గత ఏడాది జూన్ నెల నుంచి బడంగ్‌పేటలోని ఆల్మాస్‌గూడకు చెందిన అల్లం తేజస్వి పని మనిషిగా చేరింది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల కారణంగా అక్టోబర్ 2025 నుంచి 2026 ఫిబ్రవరి 23 వరకు ఇంటిని శుభ్రం చేసే సమయంలో అల్మారాలో ఉన్న బంగారు గొలుసులు, గాజులు, ఉంగరాలు, రెండు వరుసల చంద్రహారం వంటి ఆభరణాలను దశలవారీగా అపహరించింది. ఇంట్లో బంగారం కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై పి. కరుణాకర్ తన బృందంతో కలిసి బుధవారం ఉదయం హబ్సిగూడ బస్ స్టాప్ వద్ద నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ఆమె నుంచి 95.4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును చాకచక్యంగా, త్వరితగతిన ఛేదించిన ముగ్గురు కానిస్టేబుళ్లను ఏసీపీ ప్రశంసించి రివార్డులు అందించారు.




## తాళం దాచిన చోటే దొంగకు దొరికింది

### జగద్గిరిగుట్టలో 14 తులాల బంగారం అపహరణ.. నిందితుడి అరెస్టు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(వాయిస్ టుడే ): బయటకు వెళ్తూ ఇంటి తాళం చెవిని దాచిన చోటే దొంగకు దొరకడంతో.. పని సులువైందనుకున్నాడో దొంగ. అదను చూసి ఇంట్లోకి ప్రవేశించి 14 తులాల బంగారు ఆభరణాలను దోచి ఉడాయించాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మబండలో వెలుగుచూసింది. జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీకి చెందిన రేకపల్లి లక్ష్మి (63) ఈ నెల 23న సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంటికి తాళం వేశారు. ఆ తాళం చెవిని తలుపు పక్కనే ఉన్న డ్రమ్ కింద దాచి బయటకు వెళ్లారు. అయితే ఆమె తాళం దాస్తున్న విషయాన్ని అదే కాలనీకి చెందిన పత్రో శంకర్ (36) గమనించాడు. ఆమె వెళ్లగానే నిందితుడు డ్రమ్ కింద ఉన్న తాళంతో తలుపులు తీసి లోపలికి ప్రవేశించాడు. టీవీ టేబుల్‌పైనే ఉన్న అల్మారా తాళం చెవులతో లాకర్‌ను తెరిచి అందులోని సుమారు 14 తులాల బంగారు నగలను దొంగిలించి పరారయ్యాడు.పోలీసుల వేట.. నిందితుడి అరెస్టు అదే రోజు (ఈ నెల 23న) సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న లక్ష్మి దంపతులు, అల్మారా తెరిచి ఉండటం చూసి ఆందోళన చెందారు. నగలు పోయినట్లు గుర్తించి వెంటనే జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాల లతో నిందితుడు పత్రో శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు దొంగతనం విషయమై అంగీకరించాడు. అతని వద్ద నుంచి ఒక బంగారు హారం, నల్లపూసల గొలుసు, మూడు పొరల గొలుసు, లాకెట్ ఉన్న గొలుసు, నాలుగు ఉంగరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల సూచనలు.తాళం చెవులను డోర్ మ్యాట్ల కింద, షూ రాక్‌లలో, కిటికీల సందుల్లో లేదా డ్రమ్ముల వెనుక దాచవద్దని పోలీసులు సూచిస్తున్నారు.



## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట

### - పూర్ణాహుతి మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(వాయిస్ టుడే ) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ప్రకాశం పంతులు నగర్‌లో గల హనుమాన్ దేవాలయంలో శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి యంత్ర విగ్రహ ప్రతిష్ట మరియు పూర్ణాహుతి మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినేత, యాదిరెడ్డి, గుండురావు ఆలయ కమిటీ సభ్యులు మరియు బిజెపి నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సైబరాబాద్‌లో 'ఏఐ' ట్రాఫిక్ మంత్రం

### జ్యూరిక్ సాంకేతికతపై సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ సమీక్ష

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పరిధిలో ట్రాఫిక్ రద్దీకి చెక్ పెట్టేందుకు పోలీసులు సరికొత్త వ్యూహాలు రచిస్తున్నారు. యూరప్ దేశాల్లో విజయవంతంగా అమలువుతున్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' (ఏఐ) ఆధారిత ప్రిడిక్టివ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ విధానాన్ని ఇక్కడ ప్రవేశపెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గచ్చిబౌలిలోని పీఎస్ఐఓసీ, ఎస్సీఎస్సీ మీటింగ్ హాల్లో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

### ముందుగానే రద్దీ అంచనా..

ఈ సందర్భంగా స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్‌కు చెందిన 'ట్రాన్స్‌కాలిటీ' సంస్థ సీఈఓ డాక్టర్ లూకాస్ అంబుల్ ఏఐ ఆధారిత ట్రాఫిక్ పరిష్కారాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సరికొత్త సాంకేతికత ద్వారా నగరంలోని ట్రాఫిక్ నమూనాలను విశ్లేషించి, ఎక్కడ రద్దీ ఏర్పడే అవకాశం ఉందో ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. దీనివల్ల సిగ్నల్ వ్యవస్థను ఎప్పటికప్పుడు ఆటోమేటిక్‌గా నియంత్రించి వాహనాల రాకపోకలను సుగమం చేయవచ్చని తెలిపారు.

### రోడ్డు భద్రతే లక్ష్యం..

నగరంలో రాబోయే మౌలిక సదుపాయాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ట్రాఫిక్ ప్రణాళికలు రూపొందించాలని సీపీ అధికారులను ఆదేశించారు. ఆధునిక ఇంటెలిజెంట్ ట్రాఫిక్ టెక్నాలజీలను వినియోగించడం వల్ల రోడ్డు భద్రత మెరుగుపడటమే కాకుండా, సిబ్బంది పనితీరు కూడా పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో డీసీపీలు టి. అన్నపూర్ణ, ఐ. రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ మరియు ఆస్కి/ ాూజ× ప్రతినిధులు పాల్గొన్నారు.





## కుల వివక్ష దారుణంపై కేటీఆర్ ఆగ్రహం

### - బాధిత కుటుంబానికి అండగా నిలిచి ధర్నా

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే) : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్ష నేపథ్యంలో నిరుపేద కుటుంబంపై జరిగిన దారుణ దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందిన ఘటన రాష్ట్రాన్ని కలచివేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అమానుష ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేటీఆర్ బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అనంతరం ఈ ఘటనకు నిరసనగా కేటీఆర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సమాజంలో కుల వివక్షకు స్థానం లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజన్న , భౌరంపేట్ (295-డివిజన్) జిహెచ్ఎంసి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 26 ఫిబ్రవరి 2026

# డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు పెంచాలి

## జర్నలిస్టు సంఘాల డిమాండ్







**- టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

**- గన్ పార్కు నుంచి మీడియా అకాడమీకి ర్యాలీ**

**- అకాడమీ ఎదుట బైఠాయించిన డెస్క్ జర్నలిస్టులు**

ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి ):- డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల కార్డులను పెంచాలని,అర్హులైన డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులివ్వాలని పలు జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేశాయి. డెస్క్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని గన్ పార్కు నుండి నాంపల్లి చాపల్ రోడ్డులోని మీడియా అకాడమీ వరకు జర్నలిస్టుల ర్యాలీ జరిగింది. అనంతరం జర్నలిస్టులు మీడియా అకాడమీ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),టీయూడబ్ల్యూజే-143 సంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ల విషయంలో ఘోర వైఫల్యం చెందిందని, రెండేండ్లు జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి తెచ్చుకున్న పాత్రికేయులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, జర్నలిస్టు గర్తింపు కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దుస్థితి ఏర్పడిందని అన్నారు. గత ప్రభుత్వం 23 వేల అక్రెడిటేషన్ కార్డులిస్తే...ఈ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి 44 వేల కార్డులిస్తామని ప్రకటించిందని, అనేక కఠినమైన నిబంధనలు పెట్టి కార్డుల సంఖ్యను భారీగా తగ్గించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డెస్క్ జర్నలిస్టులకు గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి అక్రిడిటేషన్ కార్డులు వచ్చాయని, ప్రస్తుతం ఎడిషన్ సెంటర్ కు కేవలం నాలుగు కార్డులు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పని చేస్తున్నప్పటికీ, ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్కులు వేర్వేరుగా ఉంటాయని, ప్రతి జిల్లాకు ఒక ఇన్చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు పనిచేస్తుంటారని తెలిపారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు 12 నుంచి 8కి తగ్గించారని, వారికి కూడా15 కార్డులు ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.టీయూడబ్ల్యూజే-143 కోశాధికారి యోగానంద్ మాట్లాడుతూ, అక్రెడిటేషన్ల మంజూరులో వివక్ష తగదని, జర్నలిస్టుల అక్రిడిటేషన్ల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో మాదిరిగానే జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, లేదంటే జర్నలిస్టు సంఘాలను కలుపుకొని సచివాలయ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు వెనుకాడబో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్ బ్రహ్మం, డెస్క్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి రాజారాం, నాయకులు వెంకటరమణ, ఎస్.వెంకటేష్, మహిళా జర్నలిస్టు పి. పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావుకు వినతి పత్రం సమర్పించారు.

## ఖమ్మం పర్యటనకు కేటీఆర్ రాక..
## - భారీగా హాజరై జయప్రదం చేయాలి

**ఎంపీ వద్దిరాజు పిలుపు**



ఖమ్మం, ఫిబ్రవరి 25: (వాయిస్ టుడే) : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు గురువారం (26వ తేదీ) ఖమ్మం పర్యటనకు విచ్చేస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై పర్యటనను జయప్రదం చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. వెలుగుమట్లలో తమ గూడు కోల్పోయి నిరాశ్రయులైన బడుగు జీవులను పరామర్శించి, ఓదార్చేందుకు ఉదయం 11 గంటలకు కేటీఆర్ ఖమ్మం చేరుకోనున్నట్లు ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం ఇచ్చి, వారి సమస్యలను తెలుసుకునేందుకు ఈ పర్యటన ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై వెలుగుమట్ల బాధితులకు సంఘీభావం తెలపాలని, కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.



## భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి):- ఈనెల 26న నేటి ఉదయం 11.45 ని.లకు గౌరవ చైర్ పర్సన్‌గా తంగళ్ళపల్లి శ్రీవాణి పదవి బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా గౌరవ భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి, ఎమ్మెల్యే కూతురు కుంభం కీర్తి రెడ్డి కి మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానం పలికారు.

## మోటార్స్ & ఎలక్ట్రికల్ సానిటరీ షాప్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్‌లకు సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ మోటార్స్ఁడ ఎలక్ట్రికల్ సానిటరీ షాప్స్ అసోసియేషన్ మెంబర్స్ ఈరోజు మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్ లింగం జక్కయ్య ఓం ప్రకాష్, టెక్సమో మోటార్స్ రామకృష్ణ, ముత్యం రెడ్డి, ఆరె జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ విఫలమై.. యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

రాయదుర్గం(హైదరాబాద్): ప్రేమ విఫలమై యూట్యూబర్ కోమలి (21) ఆత్మహత్యకు పాల్పడింది. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్టణానికి చెందిన కోమలి.. హైదరాబాద్‌లో బీఎస్సీ చదువుతోంది. మణికొండలోని చిత్రపురి కాలనీ ఎల్ఐజీలో బంధువుల వద్ద ఉంటోంది. విశాఖపట్నానికే చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, యూట్యూబర్ నిఖిల్ రెడ్డిని ఆమె ప్రేమిస్తోంది. కోమలి నుంచి దూరంగా ఉండేందుకు నిఖిల్ ప్రయత్నిస్తుండటంతో ఆరు నెలల క్రితం ఆమె ఆత్మహత్యకు యత్నించగా.. బంధువులు సర్దిచెప్పారు. ఇటీవల పెళ్లి విషయంలో కోమలి, నిఖిల్‌రెడ్డి గొడవపడ్డారు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో కోమలి ఉరివేసుకుంది. ఆమె తల్లి మంగళవారం రాయదుర్గం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భరత్‌నగర్ వంతెన పక్కన వ్యక్తి దారుణహత్య

హైదరాబాద్: నగరంలోని సనత్‌నగర్ పీఎస్ పరిధిలో వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. బుధవారం తెల్లవారుజామున భరత్‌నగర్ వంతెన పక్కన శంకర్ (48) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచి చంపారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని కర్ణాటక వాసిగా గుర్తించారు. శంకర్ రెండేళ్లుగా మూసాపేటలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని పోలీసులు భావిస్తున్నారు.



## స్పందించి.. పరీక్ష కేంద్రానికి పంపించి..!

జీడిమెట్ల: తెలంగాణ వ్యాప్తంగా బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులు హడావుడితో ఇబ్బందులు పడుతుంటారు. ఈ విషయాన్ని గ్రహించిన జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించారు. ఓ విద్యార్థికి చింతల్‌లోని వాగ్దేవి కళాశాలలో పరీక్ష కేంద్రం ఉంది. కానీ ఆమె భాగ్యరథి కళాశాలకు వెళ్లారు. ఈ విషయాన్ని గ్రహించిని కానిస్టేబుల్ రఫీ వెంటనే తన ద్విచక్ర వాహనంపై విద్యార్థినిని ఆ పరీక్ష కేంద్రం వద్దకు తీసుకెళ్లారు.

## గంజాయి విక్రయిస్తున్నవ్యక్తి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



హైదరాబాద్: షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఫరూక్ నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ పౌల్ట్రీ ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బిహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మ మహతో.. స్వరాష్ట్రం నుంచి గంజాయి తీసుకువచ్చి, చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల, కాశిరెడ్డిగూడ, చింతగూడ, బాలానగర్, షాద్ నగర్ పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్టు సమాచారం అందింది. దీంతో రంగారెడ్డి డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఈనెల 24వ తేదీన సాయంత్రం దాడులు నిర్వహించింది. ఆత్మ మహతోను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 1.7 కిలోల ఎండు గంజాయిను స్వాధీనం చేసుకుంది. ఈ అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న బిహార్‌కు చెందిన సుశీల్ కుమార్, ప్రేమ్ రామ్‌లను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ముగ్గురిని షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించగా, కోర్టు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 25వ తేదీన రిమాండ్‌కు తరలించారు.

## 'కుమ్మెర' ఘటనపై సీఎం స్పందించకుంటే ఆందోళనలు



నల్లకుంట: రాష్ట్రంలో బీసీలపై పెరుగుతున్న అగ్రకులాల దాడులు, దౌర్జన్యాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. నాగర్‌కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఓ కుటుంబంపై అగ్రకులాల దాడిలో పసికందు మృతి రాష్ట్ర ప్రజలను కలచివేసిందన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ సంఘాలతో కలిసి ఆ గ్రామంలో పర్యటించి ఘటనకు సంబంధించి వివరాలు ఆరా తీసి కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు చెప్పారు. దాడిలో పాల్గొన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రఘుపతి, సురేష్, వెంకటేష్, అంజి, సతీష్, రాజు పాల్గొన్నారు.



## గాంధీలో ఐవీఎఫ్ విధానం ద్వారా మొదటి బేబీ జననం

**15 లక్షల చికిత్స పూర్తిగా ఉచితం...**

**అందుబాటులోకి రానున్న మరిన్ని సెంటర్లు...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తొలిసారిగా గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ (ఇన్‌విట్రో ఫర్టిలైజేషన్) విధానంలో శిశువు జన్మించింది. ఈ విధానం ఇటీవలో కాలంలో ప్రభుత్వ దవాఖానా గాంధీ ఆసుపత్రి మరియు ప్లేట్ల బురుజు ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులోకి వచ్చింది. ఐవిఎఫ్ విధానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇదే తొలి ఐవీఎఫ్ ప్రసవం కావడం విశేషం. అల్వాల్‌కు చెందిన శృతి అనే మహిళకు ఈ నెల 7వ తేదీన ఆడ శిశువు జన్మించినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని, త్వరలో డిశ్చార్జ్ చేయనున్నట్లు వైద్యులు వెల్లడించారు. సాధారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఐవీఎఫ్ చికిత్సకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతుండగా, గాంధీ ఆసుపత్రి వైద్యులు ఈ చికిత్సను పూర్తిగా ఉచితంగా అందించారు. ఈ విజయంపై డిపార్ట్మెంట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ వైద్య బృందాన్ని అభినందించారు. అలాగే మరో రెండు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్ రిమ్స్, ఆదిలాబాద్ రిమ్స్ లలో నూ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, త్వరలో ఐ వి ఎఫ్ విధానం అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకు గొప్ప ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, గాంధీ ఐవీఎఫ్ సెంటర్ హెడ్ డాక్టర్ శోభ తదితరులు పాల్గొన్నారు.

# బుక్ చేస్తే... బుక్కు కాదు యూరియా గోస తప్పదు

# రైతులకు ఏందయ్యా ఈ హరిగోశ..

### యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు..

### యాప్ పేరిట తప్పని ఇబ్బందులు ఇబ్బందుల్లో అన్నదాతలు..



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 25 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత కొద్ది నెలలుగారైతులకు కష్టాలు మొదలయ్యాయని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి రైతులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు పంటకు సరి సమయంలో వేయవలసిన యూరియా అందక రైతులు వారం రోజుల నుండి ఫర్టిలైజర్ షాపుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు దేవుడైన కనబడతాడు కానీ రైతుకు యూరియా బస్తా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చదువు రాదు స్మార్ట్ ఫోను లేదు మరి మా పరిస్థితి ఏంటి అని రైతులు తమ ఆవేదనను కన్నీటి రూపంలో వ్యక్తం చేస్తున్నారు యూరియా బుకింగ్ పంట నమోదు చేయించకపోతే కొనుగోలు చేయరు పంట వేసినప్పుడు ఇబ్బంది పంట తీసినప్పుడు ఇబ్బంది మరి వ్యవసాయ శాఖ ఉన్నది పంట నమోదు యూరియా బుకింగ్ కోసమేనా రైతుల పంటల పరిశీలన రైతులకు సలహాలు సూచనలు వాటికి సంబంధించిన కార్యక్రమాలు వ్యవసాయ అధికారులు మరిచిపోయి సంవత్సరాలు గడుస్తుంది ఫీల్డ్ ను పరిశీలించరు సలహాలు ఇవ్వరు మరి రైతు పంటను మెరుగ్గా పండించేందుకు మరి ఏం చేయాలి అధికారుల ఉన్నది దేనికి ఇదే అదునుగా ఫర్టిలైజర్ షాప్ యజమానులు వివిధ రకాల పురుగుల మందులను తీసుకువచ్చి యూరియా తోపాటు ఫెర్టిలైజర్ పురుగుల మందు తీసుకుంటేనే ఇస్తామని చెప్తున్నారు మరి రైతు బతికేది ఎట్లా దీనిద్వారా పంట విషతుల్యం అవుతుంది దీని ద్వారా పండించే పంటలో ఫర్టిలైజర్స్ ఉపయోగించడం వలన పంట యొక్క నాణ్యతను కోల్పోయి రైతుకు తక్కువ ధరకు గిట్టుబాటు అవుతుంది దేశం రైతన్నకు భరోసాగా నిలుస్తుంది అని ప్రభుత్వాలు చెబుతున్న కానీ రైతు దృష్టిలో భరోసా అంటే ఏంటో రైతుకే అర్థం కాలేని పరిస్థితిలో వ్యవస్థఉంది రైతు రాజ్యం అని చెప్పే పాలకులు రైతులకు పట్టపగలు చుక్కలు చూపిస్తున్నారుపంట వేసిన మొదల నుంచి విక్రయించే వరకు తిప్పలు తప్పడం లేదు ప్రధానంగా ప్రభుత్వ ఎరువుల సరఫరా పారదర్శకత కు కోసం తీసుకోవాల్సిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విధానం అధికారుల పర్యవేక్షణ లోపంతో శాపంగా మారింది స్మార్ట్ఫోన్ లేక ఉన్న ఎరువులు ఎలా బుక్ చేసుకోవాలో తెలియక రైతులు సతమతమవుతున్నారు ఇంకొందరు యాప్ లో బుక్ చేసుకుని ఫర్టిలైజర్ దుకాణాలకు వెళితే నో స్టాక్ అంటూ మాట్లాడుతున్నారు అదునుగా భావించిన కొందరు ఫర్టిలైజర్ షాపులు నిర్వాహకులు ఎరువులను బ్లాక్లో అమ్ముకోవడంతో కాసుల వర్షంగా మారుతుంది

**బస్తాకు 34 రూపాయలు అదనం ...**

ప్రభుత్వం నిబంధన ప్రకారం యూరియా బస్తా 266 కానీ 300 రూపాయలకు విక్రయిస్తున్నారు దీనికి బిల్లు ఉండదు కనీసం రిసిప్ట్ ఇవ్వరు మరియు వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నట్టు అసలు పర్యవేక్షణ ఉందా ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులు పరిశీలించిన దాఖలాలు లేవు. రైతులకు యాప్ ఓపెన్ అవుతుందా లేదా వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారు మరి ఏం జరుగుతుందని కనీసం వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదు ఆఫీసుకే పరిమితం అవుతున్నారని ప్రజల్లో మాటలు వినబడుతున్నాయి మరి వ్యవసాయ అధికారులు ఇదంతా జరుగుతున్న ఫెర్టిలైజర్ షాప్ లపై చర్యలు తీసుకోవడం లేదు అధిక ధరలకు విక్రయిస్తున్న పట్టించుకోవడం లేదు దీనిపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి పనిచేయని వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## ఆన్ ది జాబ్‌కు అనూహ స్పందన

### ప్రభుత్వ ఐటిఐ ఏపీసీ సెంటర్లలో హౌ టు గోయింగ్ శిక్షణార్తుల కోసం నిర్వహించిన ఆన్ ది జాబ్

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్‌గోయింగ్ శిక్షణార్థుల కోసం నిర్వహించిన ఆన్–ది–జాబ్ ట్రైనింగ్ కార్యక్రమం బుధవారం విజయవంతంగా జరిగింది. ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్. కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశ్రమల వాస్తవ పని పరిస్థితులపై అవగాహన కల్పించడం, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదలే ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను నిరంతరం అప్గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటే స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఏటీసీ సెంటర్లు యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 విభిన్న ట్రేడ్స్‌కు చెందిన 279 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. పరిశ్రమల ప్రతినిధులతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలకు సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఎంపికైన శిక్షణార్థులకు ఆఫర్ లెటర్లు అందజేశాయి. ఎంపికైన వారికి నెలకు రూ.10వేల నుంచి రూ.15,500 వరకు స్టైపెండ్‌తో ఆన్–ది–జాబ్ ట్రైనింగ్ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప డైరెక్టర్ ఎస్.రాజా, ప్రభుత్వ ఐటీఐ సంగారెడ్డి ప్రిన్సిపాల్ డి.తిరుపతి రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ పటాన్‌చెరు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ఎల్ అండ్ టి ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, ఏటీవో కలీమ్ బెగ్, టీవోలు మహేష్, రాఘవేంద్ర బిల్లా, ఈ.ఎస్.కళ్యాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ఒక వస్తువు కాదు.. ప్రాణాన్ని కాపాడే రక్షణ ఆయుధం: డిసిపి రామ్ రెడ్డి



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి–25 వాయిస్ టుడే : అరైవ్ అలైవ్ రెండో విడత కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలో హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం హెల్మెట్ , సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ తో కలిసి గులాబీ పువ్వులు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వారిపై తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.

మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం. రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్ర కుమార్, లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు..





## ప్రజా సమస్యలకు వారధిగా నిత్యం ప్రజాసేవలో పురపాలక సంఘం చైర్పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య

**నేరుగా వార్డులో పరిశీలన పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ ...**

**ప్రజల్లో తిరుగుతూ ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు...**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘచైర్పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య ప్రజా ప్రతినిధిగా ప్రజల్లో నిత్యం ఉంటూ పాలనపై పట్టు సాధిస్తున్నారు సమస్యలపై వార్డుల్లో కలియ తిరుగుతున్నారు పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మురికి కాల్వలను క్లీన్ చేయించి దోమలు రాకుండా నివారణ చర్యలు చేపట్టడం అంతేకాకుండా రోడ్డుపైకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించడం మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు ఏ ఇబ్బంది కలగకుండా అధికారులతో సమీక్షలు చేపట్టడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన సంక్షేమ ఫలాలను వారికి చేరే విధంగా అధికారులతో సమన్వయం అంతేకాకుండా ప్రజాప్రతినిధిగా కాకుండా ఒక సామాన్యురాలుగా ప్రజల్లో నిత్యం తిరుగుతూ హంగు ఆర్భాటం లేకుండా తనదైన శైలిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడుగుతున్నారు ఉదయం లేచిన దగ్గరనుంచి వాడవాడలా తిరుగుతూ సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించి పరిష్కారాలు చూపించే విధంగా ముందుకు కదులుతున్నారు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రతి గడపను కుటుంబాన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను అడిగి తెలుసుకుంటున్నారు అంతే కాకుండా సమయపాలన పాటించని అధికారులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కొరడా ఝులిపిస్తున్నారు అతి తక్కువ సమయంలోనే పురపాలక సంఘ చైర్పర్సన్ గా పదవి బాధ్యతలు చెప్పిన తర్వాత ప్రజల మనసులను దోచుకుంటున్నారు ఇది ఇలాగే కొనసాగి రాబోయే ఐదు సంవత్సరాలలో హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిలో పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య ప్రముఖ పాత్ర వహించాలని ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని నిత్యం ప్రజల్లో ఉండి వారికి సేవలు అందించాలని హుస్నాబాద్ పట్టణ ప్రజల కోరుకుంటున్నారు



## జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో ముదిగొండ కేజీబీవి విద్యార్థినుల ప్రతిభ

**ఘనంగా సన్మానించిన పాఠశాల బృందం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా**

ముదిగొండ మండలం ఫిబ్రవరి 25 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవి) విద్యార్థినులు జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి పాఠశాలకు, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే.. తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇటీవల జరిగిన "ఖేలో ఇండియా ఉమెన్స్ రగ్బీ లీగ్" పోటీల్లో ముదిగొండ కేజీబీవి విద్యార్థినులు పాల్గొని సత్తా చాటారు. అండర్–15 మరియు అండర్–18 విభాగాల్లో జాతీయ స్థాయిలో మూడవ స్థానాన్ని (కాంస్య పతకం) సాధించి విద్యార్థినులు రికార్డు సృష్టించారు. విజేతగా నిలిచిన వారిలో కే. కృతిక (9వ తరగతి), లాస్యశ్రీ (8వ తరగతి) రగ్బీలో కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు.ఖమ్మం జిల్లా రగ్బీ అసోసియేషన్ తరపున సబ్–జూనియర్ బాలికల విభాగంలో మొత్తం 11 మంది తృతీయ స్థానాన్ని సాధించగా, అందులో తమ పాఠశాల విద్యార్థినులు ఉండటం గర్వకారణమని పాఠశాల వర్గాలు తెలిపాయి.విజయకేతనం ఎగురవేసి తిరిగి వచ్చిన క్రీడాకారులకు బుధవారం పాఠశాల మరియు కళాశాల తరపున ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను, వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి. ఇందిర, పిఈటి సునీత, ఉపాధ్యాయులు సకియా, విమల, యాస్మిన్, నాగమణి, పుష్పలత, జ్యోతి, స్వాతి, శైలజ మరియు పాఠశాల, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## సామాజిక నాయకులు వల్లూరి సత్యానందం కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

జగ్గంపేట మండలం జె కొత్తూరు గ్రామానికి చెందిన వల్లూరి సత్యానందం తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించారు. సత్యానందం స్వగృచేరుకుని సత్యానందం తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం కొద్దిసేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరి నాని, కొత్తపల్లి సంజీవరావు,కొమ్ముకూరి శ్రీను,దరిశాల పండు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినోత్సవం



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి–25 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాకేష్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మానసిక పునరావాస వికలాంగుల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు బాలింతలకు ఫ్రూట్స్ బ్రెడ్స్, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరేపల్లి రాకేష్ మాట్లాడుతూ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి దాసరి మనోహర్ రెడ్డి అని అన్నారు. ప్రజలపై ప్రేమ అభిమానాలు పొందిన వ్యక్తి అని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి దాసరి మనోహర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ రఫీక్, చొప్పరి అరుణ్ కుమార్,ఆరేపల్లి రితేష్, ఆరెపల్లి ప్రశాంత్, చిటికెల పరమేష్, శంకర్, చొప్పరి సాయికుమార్, చొప్పరి వంశీ, కన్నవేణి సతీష్, కనకం శంకర్, బిఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో నేలరాలిన మరో విద్యా కుసుమం

### త్రిబుల్ ఐటీ హాస్టల్లో విద్యార్థినీ ఆత్మహత్య



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: నిర్మల్ జిల్లా బాసర మండల్ బాసర త్రిబుల్ ఐటీలో ఇంజనీరింగ్ విద్యార్థి బుధవారం ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో కళాశాల లో విషాదం నింపింది వనపర్తి జిల్లాకు చెందిన వసంత 21 గత మూడేళ్లుగా బాసర త్రిబుల్ ఐటీలో చదువుతోంది ఉదయం 10. 20 గంటల ప్రాంతంలో హాస్టల్ గదిలోనే ఒంటరిగా ఉన్న సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాడి గట్లనట్లు పోలీసులు తెలిపారు ప్రస్తుతం బాసర త్రిబుల్ ఐటీ ఇంజనీరింగ్ లో ఈసీఈ కోర్సు ఫస్ట్ ఇయర్ చదువుతున్న వసంత రెండు మూడు రోజులుగా ముభావం ఉన్నట్లు తెలిసింది ఆమె ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన సమాచారం మధ్యాహ్నం వరకు బాసర త్రిబుల్ ఐటీలో యజమాన్యం బయటకు తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంది. బాసర పోలీసులకు సమాచారం అందరంతో వెంటనే వసంత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బైంసా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన ఆత్మహత్య ఘటన బాసర త్రిబుల్ ఐటీ కళాశాలలో విషాదం నింపింది. పోస్టుమార్గం వద్దకు స్నేహితులు భారీగా తరలివచ్చారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 26 ఫిబ్రవరి 2026



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనుల వేగవంతానికి చర్యలు

మక్తల్ నియోజకవర్గం ఫిబ్రవరి 25 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక క్రీడా మత్స్య డైరీ శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మక్తల్ పట్టణ శివారులోని గొల్లపల్లి క్రాస్ సమీపంలో చేపట్టనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతానికి అధికారులు చర్యలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా బుధవారం రోజు యంగ్ ఇండియా ఇంజనీర్లతో పాటు స్థానిక అధికారులు, నాయకులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రాంగణాన్ని పరిశీలించి నిర్మాణ పనుల వేగవంతానికి తగు సూచనలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని, అందులో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి సూచనల మేరకు పట్టణ శివారులో దాదాపు 25 ఎకరాల విస్తీర్ణంలో 2000 మందికి పైగా విద్యార్థులతో నూతనంగా నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతానికి కీలక అడుగులు పడుతున్నాయి. పనులు ప్రారంభించి అతి త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మఖ్తల్ నియోజవర్గానికి అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి వాకిటి శ్రీహరి ధృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. దీంతోపాటు నియోజక వర్గంలో వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను సైతం వేగవంతం చేసి, గతంలో ఎన్నడూ లేనంతగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని స్థానిక నాయకులు తెలిపారు.ద



## అరైవ్ అలైవ్ నిరంతరం కొనసాగుతుంది

### డ్రైవర్ లకు ఉచిత కంటి వైద్య శిబిరం

### అవసరమైన వారికీ అద్దాలు పంపిణి:జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మాడ్గులపల్లి ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించిన అరైల్ అలైవ్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాబా హోటల్ ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రోడ్డుభద్రత ప్రమాదాల నివారణలో డ్రైవర్లు అతి జాగ్రత్త పడాలని. అత్యంత కీలకమని. డ్రైవర్లు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ ఆపకూడదని ఈ సందర్భంగా డ్రైవర్లకు సూచన చేశారు డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని వివరించారు. వయసు మీద పడుతున్న కొద్ది కంటి చూపు మందగిస్తుంది అని ఆరోగ్య నియమాలు పాటిస్తూ డ్రైవర్లు అతి జాగ్రత్తగా తమ వాహనాలను నడపాలని డ్రైవర్లకు సూచన చేశారు. మాడుగులపల్లి ఆగా మోత్కూర్ సర్పంచులు ఆరూరి నరేష్ అండెం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ ల ను ఎస్పీ అభినందించారు.అనంతరం మండల వర్కింగ్ జర్నలిస్టులకు ఎస్పీ చేతుల మీదుగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ స్థానిక ఎస్ఐ కృష్ణయ్య మండల తహసిల్దారు సరోజ పావని ఎంపీడీవో వంశీధర్ ఏఎస్ఐ పుట్టల వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది వైద్యాధికారులు పాల్గొన్నారు



## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: సోన్ మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలు, వడగళ్ల వర్షంవల్ల నష్టపోయిన మొక్క జొన్న పంటను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని సోన్, కూచన్ పల్లి, బొప్పారం, న్యూ వెల్మల్ గ్రామాల్లో నేలకొరిగిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. సుమారు ఒక్క సోన్ మండలంలోనే 1000 ఎకరాల పైనే పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీసారి నివేదికలు తెప్పించుకోవడం తప్ప ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా నష్ట పరిహారం చెల్లించలేదని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన ప్రతీ రైతును ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, బొప్పారం సర్పంచ్ నరేష్, నాయకులు నరేష్, నర్సయ్య, శ్రీనివాస్, సంతోష్, నాగయ్య, భూమరెడ్డి, రాజేశ్వర్,సాయన్న, దేవన్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మామడ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: మామడ మండల కేంద్రంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ మేరకు మామడ గ్రామంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. రూ. 10 లక్షలతో S.H.G (V.O)భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో S.H.G (V.O) వర్క్ షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ సురేందర్, ఉప సర్పంచ్ ప్రవీణ్, సీనియర్ నాయకులు బాపు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండ్ర రాజారెడ్డి మండల అధ్యక్షులు రంజిత్ తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

### డయల్ 100నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ ఫిబ్రవరి 25: పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరియు ఎల్ యు-2026 రెండో విడతలో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి జిల్లాలోని సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



## నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్‌లను సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొంది మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికైన అప్పాల గణేష్ చక్రవర్తి, కౌన్సిలర్స్ గోపు గోపి, లక్కాకుల హరీష్, అడప పోశెట్టి, మంచాల శ్రీకాంత్ యాదర్ గార్లను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువలు, పుష్ప గుచ్చములతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరవేణి నర్సాగౌడ్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, తాజా మాజీ కౌన్సిలర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమరవేణి నర్సాగౌడ్, అనుముల భాస్కర్ మాట్లాడుతూ బీసీ నాయకులు పార్టీలకు అతీతంగా రాజ్యాధికారం కోసం ఐక్యంగా పోరాడి చట్ట సబలలో బీసీ లకు 42% శాతం సాధించుకొని రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రికోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.

## కోతుల బెడద నుంచి కాపాడండి

### యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ ఝురి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఫిబ్రవరి 25: నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఝురి బి గ్రామం లో కోతుల బెడద చాలా ఉంది . దయచేసి ఫారెస్ట్ అధికారులు మా గ్రామాన్ని సందర్శించి కోతుల నుంచి మా యొక్క పిల్లలను కాపాడాలని కోరుతున్నాము . చిన్నపిల్లలకు గానీ పెద్దవాళ్ళకు గాని కదవడం జరుగుతుంది. అలాగే మా గ్రామంలో పెంకుటిల్ల పైన వచ్చి ఇండ్లపైన ఉన్న పైకప్పులను, మరియు స్లాప్ అయిన వాటర్ ట్యాంకులను నష్టం చేస్తున్నది. దయచేసి మా గ్రామంలో ఉన్నటువంటి కోతుల బెడద నుంచి కాపాడాలని కోరడం జరిగింది . యువ నాయకుడు గైక్వాడ్ సాయినాథ్ ఝురి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరం



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలం రామాజీ పేట గ్రామంలో రామాలయం వద్ద శ్రీ సత్య హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు ఉదయ్ కుమార్ మరియు శ్వేతలు ప్రత్యేక శ్రద్ధతో అనేక ఆరోగ్య సమస్యలపై వచ్చిన ప్రజలకు పలు సూచనలు చేసి మెడిసిన్ అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బెజ్జంకి మోహన్ మాట్లాడుతు సేవాభావంతో వైద్యులు ఎముకలబలపరీక్ష, ఈ సి జి, బీపీ, షుగర్, విటమిన్ డి3 తదితర 3000 రూపాయల విలువగల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి మెడిసిన్ ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇద్దం సుదీర్ భరత్ రెడ్డి, హరీష్ రావు,సూర విజయ్,కోల రాజు రాజు, అంబల్ల శివకుమార్ పాల్గొన్నారు.

## గన్నవరం మటన్ మార్కెట్‌కు శాశ్వత తాగునీటి సౌకర్యం

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో సమస్యకు పరిష్కారం

కృష్ణా జిల్లా-గన్నవరం: గన్నవరం మటన్ మార్కెట్‌లో ఏళ్ల తరబడి నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్న 19 మంది దుకాణదారులు నీటి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యతని చెబుతూ, వెంటనే అధికారులతో మాట్లాడి మార్కెట్ వరకు పైప్‌లైన్ పనులు పూర్తి చేయించి తాగునీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ ను దుకాణదారులు సన్మానం చేశారు. చిరకాల వాంఛను నెరవేర్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేవలం వినతి పత్రం ఇచ్చిన కొద్ది రోజుల్లోనే పైప్‌లైన్ పనులు పూర్తి కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా నిర్ణయాలు తీసుకునే యార్లగడ్డ వెంకట్రావు వంటి నాయకులు ఉండటం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఈ సందర్భంగా వ్యాపారులు కొనియాడారు. తమ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, జాస్తి శ్రీధర్‌కు మరియు సహకరించిన పంచాయతీ అధికారులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ మండలం చేర్ల కొండాపూర్ గ్రామానికి చెందిన రజిని అనే మహిళ ఇల్లు విద్యుత్ తీగలకు మంటలు రావడంతో రేకుల కింద ఉన్న బట్టలు నిత్యావసర సరుకులు దగ్ధం కాగ స్థానికులు స్పందించి మంటలు ఆర్పడం తో ప్రాణ ప్రమాదం తప్పింది, ఇంట్లో నిత్యావసర సరుకులు బట్టలు తదితర గృహ వినియోగ విద్యుత్ పరికరాలు మంటల్లో కాలిపోవడంతో పూర్తిగా రోడ్డున పడ్డామని ఇల్లు బాగు చేసుకునే ఆర్థిక స్థోమత లేక బస్టాండ్ సమీపంలో ఖాళీగా వాటర్ ప్లాంట్ లో జీవనం సాగిస్తున్నామని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఇల్లు మంజూరు చెయ్యాలని బాధితురాలు విజ్ఞప్తి చేసింది.

## బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఫిబ్రవరి 25: నిర్మల్ జిల్లాలో మరి బాల్యంలో మాధవ ద్రవ్యాల వినియోగం రోడ్డు ప్రమాదాలు వంటి సామాజిక సమస్యలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి మాధవ దవ్యాల నిర్మూలన బాల్య వివాహాల నివారణ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం రహదారి భద్రత బాల కార్మికుల సంరక్షణ మున్సిపల్ అంశంపై సమీక్ష నిర్వహించారు బాల్య వివాహాల సమాచారం అందిన వెంటనే సంక్షేమ పోలీస్ విద్యా శాఖలు సమన్వయంతో వెళ్లి అడ్డుకోవాలని సూచించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న TGIDC మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



ఝరాసంగం ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని ఎస్‌వీ కన్వెన్షన్ హాల్లో హద్నూర్ మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్ గారి అన్నకూతురి వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి వివాహ శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TGIDC) మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ గారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా హద్నూర్ సర్పంచ్ ప్రవీణ్, బిజీ సందీప్, బాల్ రెడ్డి, రామ్ రెడ్డి, రమేష్ రావు, విక్కీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర నాయకుడు సిరిల్ లారెన్స్.. నోరు అదుపులో పెట్టుకో

**నీ నీచ చరిత్ర కాజీపేటలో అందరికి తెలుసు..**

**నువ్వు తినే తిండి వినయ్ భాస్కర్ భిక్ష**

**వినయ్ భాస్కర్‌ను విమర్శించే స్థాయి నీదా? ఖబడ్దార్..**

**రూ.2 కోట్ల అభివృద్ధిని పనులను ఆపిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, బీఆర్ఎస్ నాయకులు**




కాజీపేట,వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిల్ లారెన్స్ చిల్లర నాయకుడు అని 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు బుధవారం కాజీపేట మీడియా పాయింట్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు సిరిల్ లారెన్స్ ది నీచ చరిత్ర అని కాజీపేటలో అందరికీ తెలుసునని విమర్శించారు. సిరిల్ లారెన్స్ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోతాడని ఆ ప్రభుత్వంలోని పథకాలు లబ్ది పొంది ఆ పార్టీ అధికారం పోగానే వెంటనే అధికారంలో ఉన్న పార్టీలోకి చేరిపోతాడని ఎద్దేవా చేశారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు అందులో లబ్ధిపొంది తర్వాత ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో చేరిన సిరిల్ లారెన్స్ మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వద్ద నమ్మినబంటుగా ఉండినట్టు నటించి,ఆయన మోచేతి నీళ్లను తాగుతూ దళితబంధు పథకం ద్వారా 10లక్షల రూపాయల కారు తీసుకున్నాడు అని వివరించారు. ఆనాడు వినయ్ భాస్కర్ పెట్టిన భిక్షతో ఈరోజు అదే కారును జీవనోపాధిగా చేసుకొని జీవనం సాగిస్తు అతను,అతని కుటుంబం మూడు పూటల అన్నం తింటూన్నారని..అలాంటి నాయకుడిని విమర్శించే స్థాయి ఆయనకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన సిరిల్ లారెన్స్ మరియు ఆయన బృందం డివిజన్‌లో ఇందిరమ్మ లబ్ధిదారుల నుండి 50 వేల రూపాయలు,కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల నుండి 5వేల రూపాయలు,సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు నుండి 3000 రూపాయలు దండుకుంటున్నారన్నారు. అంతేకాక ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిత్యావసర వస్తువులు కేవలం ఆయన మరియు 47వ డివిజన్ అధ్యక్షుని బినామీలకు మాత్రమే అందాయని,అంతేకాక వారు వరద బాధితుల సహాయార్థం వచ్చిన 15వేల రూపాయలలో కమిషన్లు తీసుకున్న సాక్షాలు మా వద్ద ఉన్నాయని ఇది స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రహించాలని సంకు నర్సింగ్ విన్నవించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 47 వ డివిజన్ లో ఇంపీరియల్ కాలనీ, పోచమ్మ గుడి ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ల నిర్మాణం, బూడిద గడ్డ,ఇంపీరియల్ కాలనీ బాలాజీ నగర్ లలో సీసీ రోడ్లు మరియు సైడ్ డ్రైన్ ల నిర్మాణం జరిగిందన్నారు. బోడగుట్టలో స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు మంజూరు చేయించానని కానీ ఈ ప్రభుత్వం రద్దు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 47 డివిజన్‌లో సిడిఎఫ్ నిధుల నుంచి కేవలం 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులు మాత్రమే జరిగాయని ఇంకా రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పెండింగ్లో పెట్టారని పేర్కొన్నారు. ఇంకెప్పుడు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మరియు బిఆర్ఎస్ పార్టీని విమర్శించినట్టు మాట్లాడితే ఖబర్దార్ అని కార్పొరేటర్ సంకు నర్సింగ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మర్యాల కృష్ణ,తండమల్ల వేణు, బండి రామచందర్, బాచి, పాలడుగుల శివకుమార్,బరిగెల వినయ్,బెదరకోట రంజిత్, కందుకూరి విజయ్,దువ్వ కనకరాజు,సయ్యద్ యాకూబ్, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.



## జాం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: సారంగాపూర్ మండలం జాం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందులో రూ. 30 లక్షలతో మూడు ౨.౧.+ (౨.౨) భవన నిర్మాణాలకు మరియు రూ. 30 లక్షలతో ౨.౧.+ (౨.౨) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి ౦ రూ. 10 లక్షలతో హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి, రూ. 3 లక్షలతో రజక సంఘ నిర్మాణానికి, రూ 5 లక్షలతో వంజరి సంఘం షెడ్ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరిపె రవళి విలాస్ తో పాటు, గ్రామ మండల బీజేపీ నాయకులు పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.




## రాయల్ పర్ఫ్యూమ్ & డ్రై ఫ్రూట్ షాప్ ప్రారంభం

ఝరాసంగం ఫిబ్రవరి 25 ( వాయిస్ టుడే) : జహీరాబాద్ పట్టణంలోని మజీద్ పాన్ షాప్ పక్కన నూతనంగా ప్రారంభమైన రాయల్ పర్ఫ్యూమ్ అండ్ డ్రై ఫ్రూట్ షాప్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయనతో పాటు కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్,వైస్ చైర్మన్ హనాన జావిద్, నాయకులు ముజఫర్, జలీల్, కౌన్సిలర్లు అహ్మద్, శిరీష, రాణి, శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కెర యాకన్నకు డాక్టరేట్



తొర్రూరు , ఫిబ్రవరి 25 వాయిస్ టుడే : తొర్రూరు మండలం వెలికట్టే గ్రామానికి చెందిన ముక్కెర యాకన్న ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భంగా బుధవారం యూనివర్సిటీ విభాగం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. చరిత్ర విభాగంలో " ల్యాండ్ కాస్ట్ అండ్ పవర్ ఆఫ్ తెలంగాణ" అంశంపై డాక్టర్ ఎస్. అంజయ్య పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను యూనివర్సిటీ విభాగం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ముక్కెర యాకన్న దంతాలపల్లి హైస్కూల్లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నాడు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా యాకన్న ను గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

## సోమయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



తొర్రూరు, ఫిబ్రవరి 25 వాయిస్ టుడే : ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,6వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పెద్దగాని కళావతి సోమన్న ను గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా సోమన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యుల సూచనలు కచ్చితంగా పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఎల్లప్పుడూ మీకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారి వెంట తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,10వ వార్డు కౌన్సిలర్ ముధసాని సురేష్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపల్ రెడ్డి,మహబూబ్ రెడ్డి, గుండాల నరసయ్య,బిక్షం గౌడ్, వెంకన్న యాదవ్, దేవేందర్ రెడ్డి, బుచ్చి రాములు,ఎర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బంధోబస్తు**

**- 163 BNSS (సెక్షన్ 144) అమలు**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భం గా సిరిసిల్ల పట్టణ కేంద్రం లోని జూనియర్ కలశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి లో పరిశీలించారు పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి, కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 16 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 దీచీూా (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని,ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు.పరీక్షా కేంద్రం నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ సిబ్బంది ఉన్నారు.

## సిరిసిల్లలో సందడి చేసిన యాంకర్ సుమ, చైల్డ్ ఆర్టిస్ట్ బుల్లి రాజు



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణానికి విచ్చేసిన యాంకర్ సుమ, చైల్డ్ ఆర్టిస్ట్ బుల్లి రాజు లు పట్టణం లోని ఓ ప్రముఖ షాపింగ్ మాల్ను ప్రారంభించిన అనంతరం పట్టణం లోని మహిళలు పిల్లలతో సరదాగా సందడి చేశారు.సుమ , బుల్లి రాజు రావడం తో పట్టణం లోని మహిళలు యువకులు చిన్న పిల్లలతో సహా పెద్దవారు కూడా ఆనందంతో షాపింగ్మాల్ వద్ద గుమి గుడారు. షాపింగ్ మాల్ అనంతరం సుమ మరియు బుల్లి రాజులు మహిళలతో మాట్లాడుతూ షాపింగ్ మాల్ అంతా తిరిగారు. బుల్లి రాజును సుమ సరదాగా చీర కొనియ్యవలసింది గా అడగగా వెంటనే 25 వేల రూపాయల చీర ను కొనిస్తున్నట్టు బుల్లి రాజు తెలిపాడు. స్థానిక మహిళలు, యువకులు, పాల్గొన్నారు.




## ఫుడ్ సేఫ్టీ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం

**ఆహార భద్రత నియమాలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి**

**ప్రజలకు ఆహార భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) ఫిబ్రవరి 25: నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన అంశాలపై ప్రజల్లో ఆహారభద్రతపై అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్లోని సమావేశంలో ఫుడ్ సేఫ్టీ కి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం మాట్లాడుతూ, గ్రామాలు, మండలాల వారిగా ప్రజలకు, వ్యాపారులకు ఆహార భద్రతకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారులందరూ కచ్చితంగా ఆహార భద్రత నియమాలు పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కలిగేలా విద్యా, వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని వివరించారు. వర్క్ షాప్ లు నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ నియమ, నిబంధనలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఆహార భద్రత నియమాలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారి బి.ప్రత్యూష అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ టి. నాయక్, డిఇఓ భోజన్న, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరికీ విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

వేములపల్లి ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే ): ప్రజలందరికీ విద్య,వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామములో సూర్యాపేట లయన్స్ క్లబ్ సౌజన్యంతో యశోద హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను లయన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి సంక్షేమ ఫలాలను అందించడమే రేవంత్ సర్కార్ లక్ష్యమన్నారు. దాతృత్వం కు మిర్యాల సోదరులు రాశీమ్మూర్తి,సుధాకర్, వెంకటేశ్వర్లు నిలిచారని కొనియాడారు.మనం సంపాదించిన సంపదను ఇతరులకు పంచడంలో సంతృప్తి లభిస్తుందని అన్నారు.మారుమూల ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ మిర్యాల సుధాకర్ మాట్లాడుతూ ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపు లో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చామని పేర్కొన్నారు. మెగా హెల్త్ క్యాంపు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఏ ఆపద వచ్చిన గ్రామ ప్రజలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు అనూహ్య స్పందన వచ్చిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పిల్లల సందీప్ నాయుడు, ఎలికట్టే భరత్, ఉపసర్పంచ్ శాలెం రాజు, రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ రేపాల మదన్మోహన్, ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి అధినేత మీలా మహాదేవ్,జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల రామ్మూర్తి,వెంకటేశ్వర్లు,కొండ సంతోష్, రాచర్ల కమలాకర్, తోట శ్యామ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో పదిహేను వేల పాస్ పుస్తకాలు పెండింగ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఫిబ్రవరి 25: ఆరు నెలలు గా పట్టా పాస్ బుక్కులు జారీ కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో రోజుకు 75-100రి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి డిజిటల్ సిగ్నేచర్ తర్వాత ప్రింటింగ్ ఏజెన్సీ ఇంటి వద్ద కే పాస్ పుస్తకాలు పంపాలి ఏజెన్సీకి ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో ప్రింటింగ్ నిలిపివేసింది ప్రభుత్వం బాధ్యతలను మరో ఏజెన్సీకి అప్పగించింది ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 15 వేల పాస్ పుస్తకాలు పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వం వెంటనే స్పందించి పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుచున్నారు



## నల్గొండ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జర్నలిస్టులకు హెల్మెట్ల పంపిణీ

మాడుగులపల్లి ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): జర్నలిస్టుల భద్రతే లక్ష్యంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాడుగులపల్లి వర్కింగ్ జర్నలిస్టులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఎస్సై కృష్ణయ్య ప్రత్యేక చొరవతో.. అగామోత్కూరు మాడుగుల పల్లి సర్పంచులు అరూరి నరేష్, అండెం రేణుక యాదయ్యల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఎస్పీ మాట్లాడుతూ.. వార్తా సేకరణలో నిరంతరం ప్రయాణించే జర్నలిస్టులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. జర్నలిస్టుల క్షేమం కోరి ఈ కార్యక్రమానికి సహకరించిన పోలీస్ శాఖ, సర్పంచులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్. మాడుగులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తాసిల్దార్ సరోజ పావని ఎంపీడీవో వంశీధర్ ఏ ఎస్ ఐ పుట్టల వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది కంటి వైద్య నిపుణులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 26 ఫిబ్రవరి 2026



## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా లో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు.పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు వచ్చే నెల (మార్చి) 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించ నున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ఆయా పరిధిలో ఉన్న మున్సిపల్ కమిషనర్లు, ఎంపీ డీఓలు పరీక్ష కేంద్రాలను ముందస్తు గా పరిశీలించి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటు లో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా ప్రదేశాల్లో వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించాలని తెలిపారు.సమావేశం లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, డీటీఓ నవీన్ కుమార్, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరుని సేవలో ప్రముఖ యాంకర్ కనకాల సుమ



వేములవాడ; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని ప్రముఖ యాంకర్ కనకాల సుమ దర్శించుకుని, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. యాంకర్ సుమ మాట్లాడుతూ, శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదని అన్నారు. స్వామి వారి కృపతో అందరు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. అర్చకులు ఆమెను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఎల్లారెడ్డి పేట, బొప్పాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ ప్రారంభించారు**



ఎల్లారెడ్డి పేట; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల బొప్పాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఇంటి గృహ ప్రవేశాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ తో ఎమ్మార్వో సుజాత మేడం, ఎంపీడీవో సత్తయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బందరపు బాల్రెడ్డి, బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి సర్పంచుల పోరా అధ్యక్షులు దొమ్మటి నరసయ్య హరిదాస్ నగర్ సర్పంచి చిర్రామ్ నాగరాజు రాజన్నపేట సర్పంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, టౌన్ అధ్యక్షులు చిన్ని బాబు, ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లారెడ్డిపేట వార్డ్ మెంబర్లు, బొప్పాపూర్ వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, గుర్రపు రాములు, బుచ్చ గౌడ్, కొండాపురం శ్రీనివాస్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామం లో ఓపెన్ జిమ్,26 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణం,20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్,10 లక్షల తో మహిళా సమైక్య భవన నిర్మాణం, నమిలిగుండు పల్లి ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించి, 12 లక్షల తో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. స్థానిక మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ల రికవరిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నా జిల్లా పోలీస్ యంత్రాంగం

**6 లక్షల విలువ గల 63 మొబైల్ ఫోన్లు రికవరీ...మొబైల్ యజమానులకు అందజేత**

**మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా www.ceir.gov.in (CEIR ) అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయం లో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన , చోరీకి గురైన సుమారు 6లక్షల రూ.విలువ గల 63 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ చేసి జిల్లా ఎస్పీ గారి చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే CEIR పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రణాళిక ప్రకారం రోడ్డు భద్రతా చర్యలు అమలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీ ఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజ్, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారుల తో రోడ్డు సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ నిర్వహించారు. ముందుగా గత నెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. వివిధ ప్రధాన రహదారు ల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ సిగ్నల్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు పైకి అడ్డుగా వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. పలు జంక్షన్లు, రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న వాటిని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ లలో కచ్చితంగా నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేయాలని సూచించారు. పరిమితి కి మించి విద్యార్థులను, ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోలు, బస్సులను తనిఖీ చేయాలని, ఓవర్ లోడ్ తో వెళ్ళే సరుకు వాహనాలపై దృష్టి సారించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ నరసింహాచారి, ఈఈ నేషనల్ హై వేస్ సురేష్ రాథోడ్, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, నేషనల్ హైవే డీఈ అన్నయ్య, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి; CITU

సిరిసిల్ల; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ కార్మికులు తమ సమస్య లను పరిష్కరించాలని CITU ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు బైఠాయించిన మున్సిపల్ కార్మికులు.సమస్యల ను పరిష్కరిం చాలని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా కి వినతి పత్రం అందజేశారు. కమిషనర్ వారం రోజుల్లోగా సమస్య లు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం తో ధర్నా విరమించిన కార్మికులు. కమిషనర్ ఇచ్చిన హామీ ప్రకారం వారం రోజుల్లోపు సమస్యలు పరిష్కరించ కుంటే పనులు బంద్ చేసి సమ్మె చేస్తామన్న CITU నాయకులు మూషం రమేష్ , కోడం రమణ లు డిమాండ్. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కాసారపు శంకర్ , సిరిసిల్ల మున్సిపల్ అధ్యక్షులు ఏల్పుల బాలయ్య , రాజయ్య , బాబా కిషన్ , మమత, లక్ష్మి , యశోద , నరేష్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**



రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంలో ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు వార్షిక పరీక్షల కంటే ముందు విద్యార్థుల లోపల దాగి ఉన్న భయాన్ని పోగొట్టి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు నిరంతరం విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేయడమే కాకుండా విద్యార్థుల కోసం వారి సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తామని తెలిపారు ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు దాదాపు 1000 మంది విద్యార్థులు ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ లో రాశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ శ్రీరాముల సంజన , జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు శివ నాయకులు మహేష్, నవీన్, రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎల్లమ్మ తల్లి జాతర

**-- భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**-- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు**

కోనరావుపేట, ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల పరిధిలోని బావుసాయిపేట గ్రామంలో ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు,ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఈ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, యువజన సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.





## విలాసాగర్ ఐదవ అంగన్వాడీలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

## అంగన్వాడి కేంద్రంలో చిన్నారి పుట్టినరోజు వేడుకలు

బోయినపల్లి ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే ప్రతినిధి) : విలాసాగర్ గ్రామంలో అంగన్వాడి ఐదవ కేంద్రంలో అంగన్వాడి పర్యవేక్షణ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సర్పంచ్ ఏనుగుల కనకయ్య , పంచాయతీ సెక్రెటరీ మిడిదొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల ప్రతి ఒక్క పిల్లని ప్రైవేటుకు పంపించకుండా అంగన్వాడికి పంపించాలని గర్భిణీ బాలింతలకు సంబంధిత ఆరోగ్య లక్ష్మీ భోజనాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు .ఏఎన్ఎం ఏ ఒక్క తల్లి కూడా ఆబార్షన్ చేయించుకోకూడదు ప్రతి తల్లి రక్త హీనత రాకుండా ఆకుకూరలతో వండిన పప్పన్నం అంగన్వాడిలో తినాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీలో చిన్నారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ వర్కర్లు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల అంతం అసాధ్యం

**మోడీ ప్రభుత్వానిది నియంతృత్వ పాలన**

**అహంకారంతోనే కొమ్మెర ఘటన**

**సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలి**

**సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**




కరీంనగర్,ఫిబ్రవరి 25(వాయిస్ టుడే):దేశంలో మావోయిస్టుల ఏరివేత అసాధ్యమని, అసమానతలు,ఆకలి కేకలు ఉన్నన్ని రోజులు ఉద్యమాలు నడుస్తూనే ఉంటాయని, మావోయిస్టులను అంతం చేయడం సాధ్యమని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో పరిపాలన కొనసాగిస్తుందని సిపిఐ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.బద్దం ఎల్లారెడ్డి భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పై డెడ్ లైన్ పెట్టి,పోలీసులను ఉసిగొల్పటం అప్రజాస్వామికమని అన్నారు. రాజ్యాంగబద్ధ పాలన వీడి, నియంతృత్వ పాలనతో దేశంలో అలజడి రేపెందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.వేలాది మంది పోలీసుల బూట్ల చప్పుళ్ళతో,తుపాకీ తూటాలతో సామాన్య అమాయకులు సమిదలవుతున్న నేపథ్యంలో మావోయిస్టులు తీసుకుంటున్న నిర్ణయం తాత్కాలిక విరామమే కానీ, ఉద్యమం అంతం కాదని తేల్చి చెప్పారు. కరీంనగర్ పార్లమెంటు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మావోయిస్టుల పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు సమర్థనీయం కాదని అవి ఆయన అవివేకానికి నిదర్శనమని అన్నారు.మావోయిస్టుల ఏరివేత బిజెపి పార్టీకి గగనకుసుమంగా మారుతుందని స్పష్టం చేశారు.రజాకార్లతో పోరాడి కమ్యూనిస్టులు చేసిన రక్త తర్పణం, సాయుధ పోరాటం,త్యాగాల చరిత్ర కలిగిన తెలంగాణలో రాజకీయ పట్టు సాధిస్తామని అనుకోవటం కలగా మారుతుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బిజెపి పాలన సాగించేందుకు ఎంతకైనా వెనుకాడేది లేదనే రీతిలో వ్యవహరించటం సిగ్గుచేటని విమర్శించారు.ఉచితాలపై ఓవైపు సుప్రీం కోర్టు చివాట్లు పెడుతున్నా,పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో పాగా వేసేందుకు ఇప్పటినుంచి కుట్రలు కుతంత్రాలకు తెరలేపుతున్నదని, ఉచిత పథకాల పేర అక్కడి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రస్తుత పోటీ యుగంలో మానవ రహితంగా రాకెట్లు అంతరిక్షంలోకి దూసుకుపోతుంటే,తెలంగాణలో ఇంకా కుల రక్కసి రాజ్యమేలుతుండడం శోచనీయమని అన్నారు.అగ్రవర్ణ అహంభావానికి రెండు నెలల చిన్నారి బలి కావడం దురదృష్టకరమన్నారు.ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ సక్రమంగా అమలు చేయకపోవడం సముచితం కాదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ యంత్రాంగాన్ని పటిష్టం చేసి భూభారతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు.సాదా బైనమాలతో కబ్జాలో ఉన్న వారికి పట్టాలు అందించాలని కోరారు. కాళేశ్వరంతో పాటు దేవాదుల, మల్లన్న సాగర్ ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేసి నీటిని పంపింగ్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్,టేకుమల్ల సమ్మయ్య,నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,న్యాలపట్ల రాజు,ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ,నాయకులు గామినేని సత్యం, కూన రవి,శాంత కుమార్ పాల్గొన్నారు.

## కాన్ఫర్మెడ్ ఐఏఎస్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్‌కు ఘన సన్మానం



కరీంనగర్,ఫిబ్రవరి 25(వాయిస్ టుడే):భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లైఫ్ మెంబర్ అయినా జీవి శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,మాజీ మేయర్ ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షత వహించారు.సభ్యులు జి వి శ్యామ్ ప్రసాద్ లాల్ చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ గా పదోన్నతి పొందినందుకు యాదగిరి సునీల్ రావు కృతజ్ఞత తెలిపి కరీంనగర్ జిల్లా ప్రజలకు ఇంకా సేవలు అందించే అవకాశం వారికి రావాలని కోరారు.శ్యామ్ ప్రసాద్ లాల్ ఏ పదవిలో ఉన్నా కూడా పదవికి వన్నతి ఇచ్చిన వ్యక్తి బాగా పనిచేసి ప్రజలనుంచి మంచి మన్ననలు పొందిన వ్యక్తి శ్యామ్ ప్రసాద్ లాల్ అని మాట్లాడారు.ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ భరత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన సన్మాన కార్యక్రమం నిర్మించినందుకు చాలా సంతోషకరంగా ఉంది అని చెప్పారు. భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడిగా గర్వపడుతున్న అన్నారు. కరీంనగర్ జిల్లాతో భగత్ నగర్ తో ప్రత్యేక అనుబంధం ఉంది భగత్ నగర్ నా సొంత ప్రాంతం నేను భగత్ నగర్ నివాసి అయినందున గర్వపడుతున్న ప్రాణం ఉన్నంతవరకు భగత్ నగర్ తో నా అనుబంధం ఈ విధంగానే కొనసాగుతుంది తప్పకుండా ప్రభుత్వం ఏ రంగంలో అవకాశం ఇచ్చిన ప్రజలకు సేవలు చేసేట్టుగా పనిచేస్తానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మనోహర్,చీటి రామారావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు అద్భుతమైన అవకాశం జర్నలిజం

**– సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ**



ఇల్లందు, ఫిబ్రవరి 25 ( వాయిస్ టుడే) : సమాజంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పాత్రికేయ వృత్తి ఒక ఉద్యోగం కాదని, అది ఉన్నతాశయంతో కూడిన ఒక లక్ష్యమని, సమాజసేవకు అద్భుతమైన అవకాశం అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. 1983లో ఇల్లందు లో అడుగు పెట్టి వివిధ పత్రికలలో జర్నలిస్ట్ గా పనిచేసిన సూర్యనారాయణ 42 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ ఓపెన్ హార్ట్ విత్ వెల్ విషర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయటానికి, సమాజానికి సేవలందించుటకు ఎంతో బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి గొప్ప అవకాశాన్నిస్తుందని అన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే ఇల్లందులో ప్రథమంగా రిపోర్టర్ గా పనిచేసే అవకాశం తనకు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, సమాచార వ్యవస్థ అభివృద్ధి చెందని ఆ రోజులలో జర్నలిస్టులు ఎంత దూరమైనా నడిచి వెళ్లి, ఎంతో అంకితభావంతో కష్టపడి వార్తలను సేకరించవలసి వచ్చేది. ఎవరూ వ్రాతపూర్వకంగా పత్రికా ప్రకటనలు ఇచ్చేవారు కాదని అప్పటి పరిస్థితులను వివరించారు. పత్రికల పట్ల ప్రజలకు ఎంతో విశ్వసనీయత, జర్నలిస్టుల పట్ల గౌరవభావం ఉండేదని తెలిపారు. ఈ ప్రాంతంలో పత్రికా స్వేచ్ఛ ఉండేదని , విధినిర్వహణ లో జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని, జర్నలిస్టులు ఎంతో ఉత్సాహంగా పనిచేసేవారని ఆయన తెలుపుతూ అప్పట్లో వెలువడిన తెలుగు ఆంగ్ల దినపత్రికలను ప్రజలు విశేషంగా ఆదరించే వారిని, ప్రభుత్వ అధికారులు, కళాశాల లెక్చరర్లు, విద్యావంతులు ఈ పత్రిక ను బాగా చదివే వారిని ఆయన గుర్తు చేశారు. జీవితంలో ఒక ఉత్తమ జర్నలిస్టుగా రాణించాలనే తన ఆశయం దైవానుగ్రహం వల్ల ఇల్లందులో నెరవేరిందని, తన పాత్రికేయ ప్రస్థానంలో ఇల్లందు ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వృత్తిలో ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులతో కలిసి పనిచేసే సదవకాశం తనకు లభించిందని, సమకాలీన సామాజిక పరిస్థితుల పట్ల చక్కటి అవగాహన, భాషాపరిజ్ఞానం, వృత్తి పట్ల అంకితభావంగలవారు అప్పట్లో జర్నలిస్టుగా ఎంపిక అయ్యే వారని ఆయన పేర్కొన్నారు. విశేష ప్రతిభాపాటవాలతో పత్రికా రంగానికి బంగారు బాటలు వేసిన జర్నలిస్టులను తలుచుకుంటే ఎంతో ధైర్యం, స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సమాజంలో జర్నలిస్టుగా తాను నిజమైన ఆత్మసంతృప్తిని పొందానని పేర్కొన్నారు.వృత్తినే దైవంగా భావించి సంవత్సరాల తరబడి పత్రికా రంగంలో విశేష సేవలందించిన జర్నలిస్టులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటూ జర్నలిజం ఒక మహాసముద్రమని, ఈ రంగంలో ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాల్సింది ఉంటూనే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో మీడియా రంగం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి ఉండాలని, జర్నలిస్టులకు ఎంతో మేలు కలగాలని సూర్యనారాయణ ఆకాంక్షించారు. చివరగా విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ 1983 లో ఇల్లందు లో ఒకరిద్దరు మాత్రమే పాత్రికేయులు వుండేవారని, అలాంటి సందర్భం లో ఆంధ్రా ప్రాంతం నుండి ఇక్కడికి వచ్చి పాత్రికేయ రంగంలో విశేష సేవలుఅందించిన సూర్యనారాయణ 42 సం. గా జర్నలిస్ట్ గా కొనసాగటం సామాన్యమైన విషయం కాదని పేర్కొంటూ ఆయనలోని నిజాయితీ, ఖచ్చితత్వం, నిష్పాక్షికత, పరిశోధనాసక్తి, ఆంగ్ల భాష పై పట్టు, సామాజిక బాధ్యత, వృత్తి పట్ల గౌరవం, సౌమ్యవ్యక్తిత్వం బహుధా ప్రశంసనీయమని పేర్కొన్నారు.

# మహాలక్ష్మి పథకంలో మహిళలకు 2,500 రూపాయలు ఇవ్వాలి

**ఆరు గ్యారెంటిలను అమలు చెయ్యాలి.**

**మహిళలకు ఈ రాష్ట్రంలో రక్షణ లేదు.**

**నాలుగు వేల పించను ఎప్పుడూ ఇస్తారు.**

**హామీలు నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి చేస్తాం**

**కరీంనగర్ తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**




కరీంనగర్,ఫిబ్రవరి 25(వాయిస్ టుడే):కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటిలు నాలుగు వందల ఇరవై హామీలు ఇవ్వడంతో తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ముఖ్యమంత్రి మాత్రం మహిళల ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు.అందుకే కరీంనగర్ లో తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు పదవీ బాధ్యతలు స్వీకరించిన వంద రోజులలో ఆరు గ్యారెంటిలను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అందుకే ఈరోజు మహిళలు ఈ ముఖ్యమంత్రి మీద దర్నాలు చేసి వారికి ఇచ్చిన హామీలు గుర్తు చేస్తున్నారు.కానీసం ఈ బడ్జెట్ లోనైన మనకు సంబంధించిన హామీల అమలు కోసం ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుదో అని మహిళల ఎంతో ఆశాగ ఎదురు చూస్తున్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు డిల్లీ నాయకులను తీసుకువచ్చి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500 రూపాయల నెలవారీ ఆర్థిక సహాయం ఇస్తాం,కళ్యాణలక్ష్మి క్రింద తూలం బాంగరం,చదువుకునే అమ్మాయకు స్కూటిలు ఇస్తాం అదేవిధంగా నాలుగు వెయ్యిల పించను మంజూరు చేస్తాం మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలను తీసుకువస్తాం అని ఇలా అనేకమైన అమలుకానీ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది ముఖ్యమంత్రి పదవి చెప్పట్టిన రేవంత్ రెడ్డి ఇరవై ఆరు నెలలు అయినప్పటికీ మహిళలకు ఇచ్చిన హామీల ఊసేలేదు అందుకే కరీంనగర్ తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో మహిళల ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు ప్రభుత్వం అతిత్వరగా ఇచ్చిన హామిలను నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి చేస్తాం అమి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి,జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సినియార్ నాయకులు వరాల శ్రీనివాస్, రంగరవేణి లక్ష్మణ్, ఊలేందుల నరేష్,చంటి శ్రీనివాస్, మహిళ విభాగం నాయకురాలు సంగీత రెడ్డి, జంగ అపర్ణ, ఎండిసల్మ, ఐలా ప్రసన్న, సంతోషిణి,చంటి శ్రీనివాస్, ఉప్పరి సంగీత,బసవేణి రాజేందర్,శీలం శ్రీనివాస్,హరిష్ శేఖర్, గుండేటి తిరుపతి,గాలిపల్లి రత్నాకర్ చారి,బండ అశోక్,సంతోష్ యాదవ్, బణాల కుమారస్వామి,సబ్బని భాస్కర్ పాల్గొన్నారు.




## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాబురావు**

జమ్మికుంట ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఎలాంటి షరతులు లేకుండా అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాబురావు అన్నారు. బుధవారం రోజున టి డబ్ల్యూ జే ఎఫ్ జమ్మికుంట కార్యాలయం లో డైరీ ఆవిష్కరణ అనంతరం బాబురావు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టు సంఘం ఏదైనా ఉందంటే టీ డబ్ల్యూ జే ఎఫ్ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు ఎలాంటి షరతులు పెట్టకుండా వర్కింగ్ జర్నలిస్ట్ అందరికీ అక్రిడేషన్ కార్డ్స్ మంజూరు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్, రాష్ట్ర నాయకులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, నాగపురి రాజు, దొడ్డే రాజేంద్రప్రసాద్, బడుగు రవికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మైనార్టీ మోర్చా నేతల ఆధ్వర్యంలో మేయర్ కోలగని శ్రీనివాస్‌కు ఘన సన్మానం

కరీంనగర్, ఫిబ్రవరి 25(వాయిస్ టుడే):బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ నేతలు కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు.ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ బల్దియాను బిజెపి కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని,మేయర్ గా కోలగని శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్,జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ కోలగని శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా నేతలు పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగరంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని మేయర్ ను కోరారు.ముఖ్యంగా మస్జిద్ పరిసర ప్రాంతాలు మరియు మైనారిటీ వార్డుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి సమీ పరవేజ్ రాష్ట్ర నాయకులు ఎండి తాజ్,ఎండి బషీరుద్దీన్,జిల్లా నాయకులు ఎండి సమీ సిద్దిక్ షాదాబ్ ,ఎండి అపాన్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**పరీక్షలకు సంసిద్ధం చేయండి**

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

కరీంనగర్,ఫిబ్రవరి 25(వాయిస్ టుడే):వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఉపాధ్యాయులకు సూచించారు.చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనుఅడిషనల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలు సమీపిస్తున్నందున రోజు విధిగా పాఠశాలకు రావాలని,ఉపాధ్యాయులతో సందేహాలు నివృత్తి చేసుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు.మోడల్ పరీక్ష జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థితో మాట్లాడి వెనుకబడిన సబ్జెక్టుపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుంటూ ప్రత్యేక తరగతులకు హాజరై పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని సూచించారు.100 శాతం మంది ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.అడిషనల్ కలెక్టర్ వెంటా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి ఆనందం,ప్రధానోపాధ్యాయులు శోభారాణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా అధ్యక్షుల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు



కరీంనగర్,ఫిబ్రవరి 25(వాయిస్ టుడే): హైదరాబాద్ లో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ తరగతులలో భాగంగా మహాత్మా గాంధీ చరకా కార్యక్రమంలో కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొన్నారు.ం

## పారదర్శకంగా, పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే):జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( ఆర్ట్సఅండ్ కామర్స్), ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతం,హాల్ టికెట్ల తనిఖీ,బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు.ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు.మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**